అధ్యాయము 3

# తిమోతి పర్యటన యొక్క ప్రోత్సాహము

## థెస్సలొనీకయలో తిమోతి యొక్క ప్రత్యేక పని (3:1-5)

**[1]కాబట్టి ఇక సహింపజాలక ఏథెన్సులో మేమొంటిగానైనను ఉండుట [2-4]మంచిదని యెంచి, యీ శ్రమలవలన ఎవడును కదిలింపబడకుండునట్లు మిమ్మును స్థిరపరచుటకును, మీ విశ్వాసవిషయమైమిమ్మును హెచ్చరించుటకును, మన సహోదరుడును క్రీస్తు సువార్త విషయములో దేవుని పరిచారకుడునైన తిమోతిని పంపితిమి. మేము మీయొద్ద ఉన్నప్పుడు, మనము శ్రమను అనుభవింపవలసియున్నదని మీతో ముందుగా చెప్పితిమి గదా? అలాగే జరిగినది. ఇది మీకును తెలియును; అట్టి శ్రమలను అనుభవించుటకు మనము నియమింపబడిన వారమని మీరెరుగుదురు. [5]ఇందుచేత నేనును ఇకను సహింపజాలక, శోధకుడు మిమ్మును ఒకవేళ శోధించెనేమో అనియు, మా ప్రయాసము వ్యర్థమైపోయెనేమో అనియు, మీవిశ్వాసమును తెలిసికొనవలెనని అతని పంపితిని.**

**వచనము 1. కాబట్టి** అనునది పౌలు తన “మిగుల ఆపేక్ష”ను (2:17) థెస్సలొనీకయలను చూచుటకు మరియు వారి గూర్చి తెలిసికొనుటను సూచించును. **ఇక సహింపజాలక** [*στέγω*, *stegō*]. “*στέγω*, అనే క్రియ ‘దాచి యుంచు’ అనే అర్థమే కాక; . . . ఈ క్రియకు సహించుటకు ‘ఒకదాని కొరకు నిలచుట’ అని కూడా అర్థము.”[1] పౌలు యొక్క ఆపేక్ష మిగుల తీవ్రమై అతడు తిమోతిని వారిని చూచుటకు మరియు అతడు ఏథెన్సులో నుండగా, వారినుండి తనకు ఒక సందేశము తెచ్చుటకు పంపుట మంచిదని ఆలోచించెను. ఈ సహోదరులు విశ్వాసములో చిన్నగా నుండి, వారి సొంతదేశస్తుల చేతిలో శ్రమపడుచుండెను (2:14), మరియు పౌలు ఒకవేళ ఎవరు వారిని ప్రోత్సహించక పోతే వారు ఒత్తిడిలో నిలువలేరని భయపడెను.

ఈ నిజము పౌలు యొక్క ప్రయాణ చరిత్రలోఅపొస్తలుల కార్యములో జతపరచబడలేదని ఇంకొక వివరణ ఇచ్చును. స్పష్టముగా, సీల మరియు తిమోతి

అతనితో ఏథెన్సుకు అనుసరించిన తర్వాత (అపొ. 17:14, 15), వారు అతనితో కొద్దికాలము ఉండిరి. అప్పుడు, పౌలు తిమోతిను థెస్సలొనీకయకు తిరిగి పంపెను (వ. 2). సీల కూడా బహుశా ఆ ప్రాంతమునకు తిరిగి పంపబడెను అని మనము ఆరా తీయవచ్చు (సాధ్యమైనంత వరకు బెరియ) ఎందుకంటే పౌలు **ఏథెన్సులో ఒంటరిగా విడువబడెను** [καταλείπω, *kataleipō,* "వెనుకకు విడువబడుట," లేక "విడిచిపెట్టబడిన"][2] ఎక్కడైతే క్రీస్తుని గూర్చి వినుటకూ కష్టమైన విదేశీ వాతావరణం ఉండెనో ఆ చోట ఆ అపొస్తలుడు ఉండెను. అందువలన అతడు సహాయము పొందుటకు, మరిముఖ్యముగా ఈ పరిస్థితిలో ఇష్టపడెను, కాని వారి సంక్షేమము కొరకు మూల్యం చెల్లించుటకు సిద్ధపడెను. ఏథెన్సులో అతనికి కొంత ప్రతికూల అనుభవము తర్వాత, అక్కడ కొరింథీ వెళ్లెను, అతడు"మాసిదోనియా" (థెస్సలొనీకయ మరియు బెరియా ఉన్నచోటు), నుండి కలిసి వచ్చిన సీల మరియు తిమోతి, అతనితో కలిసిరి (అపొ. 18:1-5).

**వచనములు 2-4. తిమోతి** పౌలు యొక్క **సహోదరుని**గా వర్ణింపబడెను, మరల కుటుంబ భావమును లోపల వుంచుకొని మరియు పౌలు తన కంటే ఉన్నతముగా భావించలేదని ప్రదర్శించెను. అతడు **దేవుని పరిచారకుడు** అని కూడా వర్ణించెను. ఇది చాలా ఎక్కువగా వర్ణించబడిన అభినందన, ఇది తిమోతి పౌలుకు కాని లేక యే ఇతర మనుష్యునికి కాని పరిచర్య చేయలేదని వివరించును; అయితే అతడు దేవుని పరిచర్యలో దేవునికి తోడు. ఈ వచనములో, "పరిచారకుడు" అనే పదము συνεργός (*sunergos*) అను గ్రీకు పదము నుండి వచ్చెను. అయితే, కొన్నిరాత ప్రతులలో διάκονος (*diakonos*)[3]. *Diakonos* కూడా "deaconess" అదే పదము రోమా 16:1 (RSVలో) అనువదించబడినది, మరియు 1 తిమోతి 3:8 కూడా ఇదే పదము వాడబడినది. అయితే, అది ఒక ఉద్యోగమని తెలుపుటకూ ఏ అర్హతను ఇవ్వలేదు. అది పరిచారకుడు లేక పనివాడుకు సులుపైన అర్థము. తిమోతి **క్రీస్తు సువార్తలో** ఒక "పరిచారకుడు." "సువార్తలో" సేవకుని పని క్రీస్తు పాపులను కొనుటకు మరణించాడనే శుభవార్త చెప్పడం. పౌలు తిమోతిని, అతడు పౌలు స్థానములో వచ్చాడని వారు అతడికి స్వల్ప ప్రాధాన్యత ఇవ్వకుండా బహుశా వారిని ఒప్పించుటకు గొప్పగా పొగడి ఉండవచ్చు.

తిమోతి థెస్సలొనీకయులను **స్థిరపరచుటకు** పంపబడ్డాడు. "స్థిరపరచుట" అనేది గ్రీకు పదము στηρίζω (*stērizō*) నుండి వచ్చినది దాని అర్థము "సరిచేయు," "త్వరగా చేయు" . . . మరియు వారికి అవసరమైన దానిని ఖచ్చితంగా తెలియజేస్తుంది - విశ్వాసములో నిలడగా ఉండునట్లు చేయు సహకారము అని వ్యక్తము చేయును.[4] తిమోతి **విశ్వాస విషయమై హెచ్చరించుటకు** (1:8; 3:5-7; 5:8తో పోల్చుము), వారిని సంతోషపరచి లేక "స్థిరముగా" ఉండుటకు కూడా పంపబడెను.

తిమోతి వారిని ప్రోత్సహించుటకు, వారు భగ్నము చేయబడకుండా, లేక దేవుని

దగ్గర స్థానమునుండి పెరికిపేయబడకుండా మరియు **ఈ శ్రమల** వలన RSV చెప్పినట్లు దేవుని నుండి దూరము చేయబడెను. "ఈ శ్రమలు" "వారి సొంతదేశస్థుల" నుండి అనుభవించిన బాధలు అని 2:14లో ప్రస్తావించబడెను. పౌలు వారికి శ్రమలు వచ్చునని ముందే తెలుసు అని చెప్పెను, ఎందుకంటే అతడు తర్వాత వచనములో చెప్పినట్లు, అవి వచ్చునని ముందుగా చెప్పితిమి. అలాంటి శ్రమలు ఎప్పుడూ శారీరకమైనవి కాదు, కాని కొన్నిసార్లు తోటివారి ఒత్తిడి ఫలితంగా కూడా కలగవచ్చు. ఇదే విషయము 2 తిమోతి 3:12లో కూడా కనబడును (యోహాను 15:19; మత్తయి 10:34తో పోల్చుము).

**మీతో ముందుగా చెప్పితిమి** అనేది గ్రీకు పదము προελέγομεν (*proelegomen*), ఇది అసంపూర్ణ రూపమైన προλέγω (*prolegō*). అసంపూర్ణ క్రియ మరల జరుగు క్రియలను సూచించును, అది NASB "మీకు ముందుగా చెప్పితిమి"తో నిర్ధారించబడెను. అతడు అదేపనిగా శ్రమల గూర్చి హెచ్చరించెను. అయితే, ఒక వ్యక్తి వ్యక్తిగతంగా అనుభవించకపోయినా ఇంకా "ఆశ్చర్యంగా పట్టబడవచ్చు" మరియు అతనిని హెచ్చరించినా అతడు నిరుత్సాహపరచబడెను. ఇదియే పౌలు యొక్క భయము.

**వచనము 5.** అతని ఆందోళన మరి బలముగా మారి అతడు **ఇకనుసహింపజాలక**, అతడు వారిని పరీక్షించుటకు తిమోతిని పంపెను. అతడు **శోధకుడు** (అపవాది, మత్తయి 4:3-5) వారిని మోసము చేసి మరియు వారిని పడిపోవునట్లు చేసి, ఆ థెస్సలొనీకయుల ఆత్మలు నశించులాగున పౌలు కృషి అంతా నిరర్థకము చేయునని భయపడెను. (κενός [*kenos*], "వ్యర్థము" గూర్చి 2:1పై చర్చను చూడుము.)

పౌలు "నేను" అనే ఏక వచనము వారి గూర్చి లోతుగా మరియు వ్యక్తిగతముగా ఆందోళన పడుచుండెనని వివరించుటకు వాడబడెను, మరియు పౌలును నిందించిన వారు ఏమి చెప్పినప్పటికీ, తిమోతిని పంపాలనే ఆలోచన అతనిదే. అతడు వారిని విడువలేదు.

## తిమోతిచే తేబడిన సమాచారమును బట్టి సంతోషించుట (3:6-10)

**6తిమోతియు ఇప్పుడు మీయొద్దనుండి మాయొద్దకు వచ్చి, మేము మిమ్మును ఏలాగు చూడ నపేక్షించుచున్నామో ఆలాగే మీరును మమ్మును చూడ నపేక్షించుచు, ఎల్లప్పుడును మమ్మును ప్రేమతో జ్ఞాపకము చేసికొనుచున్నారని, మీ విశ్వాసమును గూర్చియు మీ ప్రేమను గూర్చియు సంతోషకరమైన సమాచారమును మాకు తెచ్చెను. 7అందుచేత సహోదరులారా, మా యిబ్బంది అంతటిలోను శ్రమ అంతటిలోను మీ విశ్వాసమును చూచి మీ విషయములో ఆదరణ పొందితిమి. 8ఏలయనగా, మీరు ప్రభువునందు స్థిరముగా నిలిచితిరా మేమును బ్రతికినట్టే. 9-10మేము మీ ముఖము**

**చూచి మీ విశ్వాసములో ఉన్న లోపమును తీర్చునట్లు అనుగ్రహించుమని రాత్రింబగళ్లు అత్యధికముగాదేవుని వేడుకొనుచుండగా, మన దేవునియెదుట మిమ్మునుబట్టి మేము పొందుచున్న యావత్తు ఆనందము నిమిత్తము దేవునికి తగినట్టుగా కృతజ్ఞతాస్తుతులు ఏలాగు చెల్లింపగలము?**

**వచనము 6.** పౌలు ఈ లేఖ వ్రాసినప్పుడు, తిమోతి"ఇప్పుడు" థెస్సలొనీకయ నుండి కొరింథీకు ప్రయాణమై వచ్చెను, పౌలు తిమోతి థెస్సలొనీకయకు వెళ్లిన తర్వాత ఏథెన్సు వెళ్లెను (అపొ. 18:5). పౌలు తిమోతి థెస్సలొనీకయుల గూర్చి **సంతోషకరమైన సమాచారమును** తెచ్చెను. "సంతోషకరమైన సమాచారము" అనునది గ్రీకు పదము εὐαγγελίζω (*euangelizō*) నుండి వచ్చినది, అర్థము "తేవడం లేక శుభావార్తను ప్రకటించటం."[5] ఈ సూచన "సంతోషకరమైన సమాచారము" ఒకరి నుండి ఒకరికి "మంచి సమాచారమును" ప్రకటించుట అనే విషయము స్పష్టము (అపొ. 8:4తో పోల్చుము).

అది వారి **విశ్వాసము మరియు ప్రేమ** లేక ఔదార్యమును (KJV) గూర్చిన "సంతోషకరమైన సమాచారము." వారి "విశ్వాసము" దేవునిపై వారి నమ్మకమును సూచించును, అది "పనిని" కలిగించి, మరియు వారి "ప్రేమ" అది "ప్రయాసను" కలిగించిన విధము (1:3). నిజానికి, నిజమైన ప్రేమ ఏదో విధమైన క్రియను తెచ్చును (1 యోహాను 4:10తో పోల్చుము). అలాగే, తిమోతిచే తేబడిన సంతోషకరమైన సమాచారము థెస్సలొనీకయులు మొత్తము ఇంకా పౌలుపై ప్రేమ కలిగియుండెనని కూడా జతచేయబడెను. అది, పౌలు యొక్క విమర్శకులు థెస్సలొనీకయులను పౌలు వారిని "మోసము" చేయాలని కోరుకొనే ఒక అబద్ధ బోధకుడని ఒప్పింపలేకపోయిరి (2:3; NIV). వారు ఇంకా అతనిని **చూడ నాపేక్షించు**చున్నారు, ఎలాగైతే అతడు వారిని చూడాలని అనుకొనుచున్నాడో అదే విధముగా (2:17). పౌలు బహుశా వారు అతని గూర్చి ఏమనుకుంటున్నారో దానిగూర్చి మాత్రమే ఆందోళన పడట్లేదు. అతడు ఒకవేళ థెస్సలొనీకయులు అతని విమర్శకులచే అతనిపై చేయబడిన కఠిన అంచనా ప్రతిపాదనలు అంగీకరించునేమో నని ఆలోచించి, వారు వైఖరిలో లేక బోధలో, లేక రెండింటిలో దారి తప్పి వారి సొంత నాశనమునకు దారితీసే ఒక గొప్ప అవకాశమున్నది.

**వచనము 7.** పౌలు తిమోతి రాకకై ఎదురుచూచు చుండగా, మొదట ఏథెన్సు వద్ద మరియు తర్వాత కొరింథీ వద్ద, అతడు **ఇబ్బంది** మరియు **శ్రమను** భరించెను. ఏథెన్సులో, అతడు విగ్రహారాధన కలిగి వుండడం అది ఆ పట్టణమంతా వ్యాపించడంలో అనుమానం లేదు (అపొ. 17:16-18). కొరింథీలో, అక్కడ నివసించే మూర్ఖులైన యూదులు అతని"యిబ్బంది"ని రెచ్చగొట్టవచ్చు (అపొ. 18:5, 6). థెస్సలొనీకయుల నమ్మకత్వమును తిమోతి నుండి వినినప్పుడు, పౌలు **ఆదరణ**, లేక "ప్రోత్సాహము" పొందెను (NIV) వారి **విశ్వాసమును** బట్టి - అదేమిటంటే, ఒత్తిడి మరియు హింసలో దేవునిలో అలాగే ఆయన మార్గములో వారి నిరంతర నమ్మకము.

“ఆదరణ పొందితిమి” అనే పదము “ప్రోత్సాహము” అనే అదే పదము వచనము 2లో, ఏదైతే παρακαλέω (*parakaleō*), దాని అర్థము “ప్రేరేపణ మరియు ప్రోత్సాహము ద్వారా సహాయము.”[6] Georg Braumann “*parakaleō*” NTలో 109 సార్లు వచ్చును మరియు దాని అర్థము: (a) రమ్మని ఆజ్ఞాపించు, ఆహ్వానించు, అడుగు, వేడుకొను; (b) ప్రోత్సహించు; (c) ఆదరణ, ప్రోత్సాహము. ఆ నామవాచకము παράκλησις (*paraklēsis*) అర్థము హెచ్చరించు, ప్రోత్సాహము, వేడుకోలు, అభ్యర్థన, ఆదరణ, బుజ్జగింపు.[7] ఖచ్చితముగా, గ్రీకు వాక్యము అతడు “మీ గూర్చి” (NASB) కాదు కాని “మీపై” (ἐφ᾽ ὑμῖν, *eph humin*) “ఆదరణ పొందెను.” “‘మీపై’ అనునది అలాంటి సంబంధములో అసాధారణ విభక్తి, మరియు దాని ప్రాధాన్యత ఏంటంటే పౌలు యొక్క నూతన బలము థెస్సలొనీకయుల ‘పై’ స్థిరముగా ఆధారపడివుంది . . . మరియు ఇది ఉంచే భావన ఏదనగా నూతన బలము పౌలును తన కష్టములన్నిటి లోనుండి పైకిలేచి తనను తాను కనుగొనే విధముగా మలచెను.”[8]

**వచనము 8. ప్రభువునందు స్థిరముగా నిలిచి** στήκω (*stēkō*), అర్థము నిన్ను నీవు “ఆటంకపరచు” కొనుటకు తిరస్కరించు (3:3). అనుకూలముగా చెప్తే, అది “ఓర్పు”ను చూపునని అర్థము (1:3; NIV), అందువలన “పని” మరియు “శ్రమ”చే వర్ణించబడెను (1:2, 3). దీని అర్థము, “ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి” (1 కొరింథీ. 15:58) అనుమానము మరియు అనిశ్చితిని చూపకుండా ఉండుట. *Stēkō* అనగా “[ἵστημι] *histēmi*, నుండి తీయబడిన తర్వాతి రూపము, *histēmi* మంచిగా పనిచేయుట ‘స్థిరముగా నిలిచి’ అనే ఆలోచనను వ్యక్తము చేయుట . . .”[9]

పౌలు వారు మంచిగా ప్రవర్తించుచున్నారని విన్నప్పుడు అతని ఆనందము **బ్రతికినట్లు** చేసెను, ఏదనగా, ప్రయాసతో నడిచివెళ్లుట కాదు కాని, అతనిని అతడు అనుభవిస్తూ మరియు ఆనందించుట. ఇది పౌలు ఆత్మీయత గూర్చి చాలా చెప్పును. అతని నిజమైన సంతోషము ప్రజలు ఆత్మీయంగా ముందుకు వెళ్లుట చూచినప్పుడు కలుగును, దాని అర్థము అతడు నిజముగా “పైనున్నవాటియందే మనస్సుపెట్టెను” (కొలస్సి. 3:1-4). మనము పౌలు వలె ఉన్నామా? మనము మన సహోదరులు విశ్వాసములో ఉండి మరియు ఆత్మీయంగా ఎదుగుట చూచినప్పుడు మనకు గొప్ప సంతోషము వచ్చునా? మనము ఎప్పుడు ఎక్కువగా ప్రోత్సహింపబడుదుము? అది సంఘము పెద్ద అడుగులు వేస్తూ ముందుకు వెళ్లినప్పుడా లేక మనకు ఇష్టమైన ఆట బృందము గెలిచినప్పుడా?

**వచనములు 9-10.** మనకు పౌలు తరచుగా మరియు క్రమముగా ప్రార్థించెనని ముందే తెలుసు, మరియు ఈ ప్రార్థనలు ముఖ్యముగా థెస్సలొనీకయుల కొరకు కృతజ్ఞతార్పణ కలిగియుండెను (1:2-4 పై చర్చ చూడుము). ఇక్కడ మనము థెస్సలొనీకయులను ఆత్మీయంగా దేవుడే జీవింపచేసెనని అతడు అర్థము చేసికొనుట చూచెదము, మరియు పరోక్షంగా అతనికి **యావత్తు ఆనందము** ఇచ్చెను, అందువలన

అతడు **దేవునికి కృతజ్ఞతాస్తుతులు** చెల్లించెను. "గ్రీకులో అక్షరాలా, 'దేవునికి ఏలాగు కృతజ్ఞతలు చెల్లింతుము?' అని ఉండును [ἀνταποδίδωμι] *antapodidōmi* అనే క్రియ ఇక్కడ అనిశ్చితకు అర్థం (cf. 2 థెస్స. 1:6), 'చెల్లింపవలసినది తిరిగి చెల్లించుట' అనే భావము."[10]

అయితే, థెస్సలొనీకయులకు వారు పౌలు వ్రాసిన ఆ కృతజ్ఞతలు అన్నీ చదివినప్పుడు వారికి ఒక వెచ్చని భావన కూడా ఉండవచ్చు ("మీ" మరియు "మీ యొక్క" అనే వివరణ వచనములు 6-10లో చూడుము). **దేవుని యెదుట** లేక "మన దేవుని సన్నిధిలో"ఈ ఆనందము ప్రాముఖ్యమైనది (NIV). స్పష్టముగా, పౌలు తాను మరియు తన సహచరులు అనుభవించినది స్వార్ధ గుణము కాదు. కాని అది వారు "దేవుని యెదుట" ఉంచుటకు ఒక విధముగా సంతోషించిరి మరియు అతనిని పరీక్షించదలచెను, ఎందుకంటే వారి నిజ ఆసక్తి వారి సొంత ఘనత కోసం కాదు కాని థెస్సలొనీకయుల ఆత్మల రక్షణ కొరకు ఉండెను.

పౌలు మరియు అతని సహపనివారు **రాత్రింబగళ్లు** ప్రార్థన చేసెను అనునది వారి ప్రార్థనయొక్క భావమును గూర్చి చాలా తెలుపును. వారు దాని ప్రభావములో అనుమానము లేకుండా నమ్మిరి (యాకోబు 5:16తో పోల్చుము). వారు ప్రార్థించుచుండగా, అభ్యర్థన ఏంటంటే పౌలు **మీ ముఖము చూచి,** లేక వ్యక్తిగతముగా వారిని దర్శించాలని. తిమోతిని వారియొద్దకు పంపిన వాస్తవము అతనిని పూర్తిగా తృప్తిపరచలేదు. అతడు ఇంకా **లోపము తీర్చునట్లు** (లేక సరియైన క్రమములో ఉంచు) వారిని దర్శించాలని కోరెను. వారు నేర్చుకొనుటలో లోపములు ఉండెను. "తీర్చుట" అనునది καταρτίζω (*katartizō*) నుండి వచ్చి ఏదైతే వలలు "బాగుచేసికొనుటకు" (మత్తయి 4:21) లేక మనుష్యులకు (గలతీ. 6:1) వాడబడినది. *Katartizō*[11]లో A. T. Robertson యొక్క వివరణ చూడుము.

థెస్సలొనీకయుల గూర్చి తిమోతి యొక్క నివేదిక మొత్తముగా మంచిగా ఉండెను, కాని వారికి ఇంకా బోధ మరియు పరిణితి అవసరము, దాని వలన వారు "ఇంకా ఎక్కువ వృద్ధి" పొందవచ్చు (4:1, 10). పౌలు వారికి ఇవ్వాలని ఆశించిన ఈ మరింత బోధ వారి **విశ్వాసములో** వున్న కొరతలను జయించుటకు సహాయపడాలనే ఉద్దేశము. ఈ సందర్భములో, "విశ్వాసము" బహుశా థెస్సలొనీకయులు కలిగిన సిద్ధాంతములను సూచించును, మరియు వారి సిద్ధాంతములలో రెండవ రాకడను గూర్చిన ప్రధాన లోపమై ఉండవచ్చు. ఇదే "విశ్వాస" వాడుక యూదా 3లో కనుగొందుము.

# పౌలు మరియు అతని సహపనివారి యొక్క శుభములు మరియు ప్రార్థనలు (3:11-13)

**[11]మన తండ్రియైన దేవుడు మన ప్రభువైన యేసును మమ్మును నిరాటంకముగా మీయొద్దకు తీసికొని వచ్చును గాక. [12-13]మరియు మన ప్రభువైన యేసు తన పరిశుద్ధులందరితో వచ్చినప్పుడు, మన తండ్రియైన దేవుని ఎదుట మీ హృదయములను పరిశుద్ధత విషయమై అనింద్యమైనవిగా ఆయన స్థిరపరచుటకై, మేము మీ యెడల ఏలాగు ప్రేమలో అభివృద్ధిపొంది వర్ధిల్లుచున్నామో, ఆలాగే మీరును ఒకని యెడల ఒకడును మనుష్యులందరి యెడలను, ప్రేమలో అభివృద్ధిపొంది వర్ధిల్లునట్లు ప్రభువు దయచేయును గాక.**

**వచనము 11.** పౌలు ఒకవేళ తాను థెస్సలొనీకయకు మరల వెళ్తే అది కేవలం తన **తండ్రియైన దేవుడు మార్గమును** [తన] **చూపుటకు** ("మార్గము సరాళము చేయుటకు"; NIV) తానే కలుగజేసుకొని అతనితో పాటు పౌలు ప్రేమించే యజమానుడు, **మన ప్రభువైన యేసుతో** వెళ్లును. పౌలు తిరిగి వచ్చుటకు దైవాధీనములో "మార్గమును సుగమము చేయుటకు" వారిద్దరు ఏకమైయున్నారనే వాస్తవము పౌలు యేసు దైవమని, మరియు తన తిరిగి రాకడకూ ఆటంకములను యేసు తీసివేయు సమర్థుడని గుర్తించినట్లు తెలుపుతుంది. "నడిపించు" κατευθύνω (*kateuthunō*) నుండి వచ్చినది, ఒక "పాత క్రియా పదము" దాని అర్థము, "మార్గమును సరాళము చేయుట."[12] "మన తండ్రియైన దేవుడు" అనేది పౌలు దేవునితో కుమారుని బంధమును అనుభవించుటను సూచించును.

పౌలు థెస్సలొనీకయకు తిరిగి వెళ్లాలనే ప్రార్థన ఎప్పటికైనా అనుకూలంగా జవాబివ్వబడినదా? అది జరిగినట్లు కనబడును. మూడు లేక నాలుగు సంవత్సరముల తర్వాత అతడు మాసిదోనియా గుండా, థెస్సలొనీకయ వున్న ప్రాంతము వెళ్లి, మరియు "ఆ ప్రదేశముల" ప్రజలను "పెక్కుమాటలతో హెచ్చరించెను" (అపొ. 20:1, 2). బహుశా, థెస్సలొనీకయ తను దర్శించిన చాలా స్థలాలలో ఒకటి. దానికి తోడు, తర్వాత అతడు మరల ఇంకొకసారి బహుశా వెళ్లెను (1 తిమోతి 1:3).

**వచనములు 12-13.** పౌలుకు వారిపట్ల వున్న ప్రేమ (*agape,* 1:2, 3పై చర్చ చూడుము) వారితోతనకున్న ప్రతి సంబంధముతో మరింత బలముగా పెరుగుచుండెను. వారు ప్రేమలో రకముగా కూడా వర్ణింపబడెను కాని, పౌలు వారి ప్రేమ **అభివృద్ధి** చెంది అది నిలిచిన స్థానముకు పైగావుండి అతడు వ్రాసినప్పుడు, అది ఇంకా **సమృద్ధిగా,** లేక "పొర్లిపారే"దిగా ఉండవలెను (NIV). అతడు వారి ప్రేమ **ఒకనియెడల ఒకని**కి వృద్ధిపొందునట్లు ప్రార్థించెను, అది కూడా, అక్కడున్న క్రైస్తవుల మధ్య. పరిణితి చెందిన క్రైస్తవులు ఒకరినొకరు ప్రేమించుకొనుచు మరియు **మనుష్యులందరిని** ప్రేమించును (1 యోహాను 4:7; గలతీ. 6:10 చూడండి).

"సమృద్ధి" అనే పదము "అబివృద్ధి"కి తీవ్రమైన పదముగా కనబడును. David J. Williams నమ్మినట్లు మరియొక ప్రైపు, ఈ రెండు పదముల వాడుక కేవలం వక్కాణించుటకై అయివుండవచ్చు, అందులో సమానార్థకములు ఉన్నాయి.[13]

నిజముగా పరిణితి చెందిన దేవుని బిడ్డ చాలా తిరుగుబాటు చేసే మనష్యుల సంరక్షణలో కూడాభిన్నంగా వుండరు, ఎందుకంటే మనుష్యులందరూ క్రైస్తవుల పరలోక తండ్రి యొక్క సంతానము. దేవుడు మనుష్యులందరిని ప్రేమించును, మరియు మన సొంత ప్రేమకు దేవునిని ఒక మాదిరిగా వాడాలి (యోహాను 3:16; మత్తయి 5:48 చూడుము). వాస్తవముగా, మనము ప్రజలందరినీ ప్రేమిస్తామా? మనము నిజాయితీగా ప్రజలందరిని ప్రేమించమని ప్రస్తావించగలమా మరియు దానికి స్పష్టమైన ఉదాహరణ మన జీవితంలో ఉందా? ఇతరులకు దేవుని వర్తమానమును పంచుటకు సహాయపడుచున్నామా? అలాచేయుట మనము భూమిమీద మంచిగా జీవించి మరియు నిత్యత్వము రక్షింపబడుము అని బోధించేవారికి సహాయపడును. ఖచ్చితముగా వారికి సువార్తను ఇవ్వడం మన ప్రేమను చూపించడానికి ఒక ఉత్తమమైన మార్గము.

ఒక వ్యక్తికి గాని లేక కొంతమంది వ్యక్తులకు గాని చివరి రక్షణ, బహుశా, క్రమముగా **ప్రభువైన యేసు** వచ్చినప్పుడు వచ్చును, అది, ఆయన రెండవ రాకడ (4:15తో పోల్చుము). అతడు మనుష్యులందరికి తీర్పు తీర్చుటకు వచ్చును (యోహాను 5:22-30).

"వచ్చును" అని ఇక్కడ వాడిన పదము παρουσία (*parousia*). ఇదే పదము 2:19లో కనబడును, కాని ఆ వచనము వచ్చేవరకు వేచియుండడం మంచిగా కనబడును. 2:19 పై తన ప్రకటనలలో Leon Morris ఈ వాక్యముపై దృష్టి యుంచెను:

> ఇది క్రైస్తవ గ్రంథాలలో మొదట వచ్చిన ప్రాముఖ్యమైన పదము. దాని మామూలు అర్థము "ఉండుట" (1 కొరింథీ. 16:17, 2 కొరింథీ. 10:10లో వున్నట్లు). ఇది "ఉండుటకు వచ్చును" "వచ్చుట" అనే భావమును రేపును (2 కొరింథీ. 7:6 f). ప్రజల సాధారణ భాషలో ఈ పదము ముఖ్యముగా ఒక గొప్ప వ్యక్తి, ఒక రాజు లేక ఒక చక్రవర్తి వచ్చుచున్నప్పుడు అన్వయించబడును, మరియు అది రాజరిక సందర్శనకు సాధారణ పదము. క్రొత్త నిబంధనలో రాజరిక సందర్శనకు, మన ప్రభువు రెండవ రాకడకు అది ఒక పారిభాషికంగా మారెను. క్రొత్త నిబంధన నుండి క్రైస్తవ సాహిత్యములోనికి సాధారణముగా వెళ్లెను . . . ఇక్కడ పౌలు వాడినట్లు . . . ఈ పదము ప్రభువు యొక్క విజయోత్సవ రాకడకు ఒకస్థాయిగా వర్ణించబడినది. మరియు అప్పటికి కూడా, పౌలు థెస్సలొనీకయులు అతని నిరీక్షణ, మరియు ఆనందము మరియు అతిశయ కిరీటమై యున్నారని చెప్పుచుండెను. రాజరిక *parousia* సందర్భంగా ప్రజలు కొన్నిసార్లు వారిని వారు కిరీటము ఇచ్చుటకు అవసరమైన వారిగా కనుగొనుట ప్రాముఖ్యత లేకుండా వుండదు. కాని ఈ రాజు వచ్చునప్పుడు ఆ కిరీటము అతని ప్రజలది.[14]


పౌలు, దాదాపు ఒకేవిధముగా, యేసు తన **పరిశుద్ధులందరితో కూడా** వచ్చును అని ప్రస్తావించెను. ఈ “పరిశుద్ధులు” ఎవరు? గ్రీకు పదము ἅγιοι (*hagioi*), అక్షరాలా అర్థము “పరిశుద్ధులు.” ఈ విధేయతగల ప్రజలు అంతిమ తీర్పుకు ముందే వెళ్లిపోయారా, మరియు ప్రభువు వచ్చునప్పుడు ఎవరి ఆత్మలు ఆయనతో కూడా వచ్చును? లేక ప్రభువుతో పాటు వచ్చేవారు దేవదూతలా? గ్రీకు పదము రెండు విధాలుగా అనేక ప్రకరణములలో సరిగా వర్ణించబడెను. ఇక్కడ, NASB, KJV, మరియు RSV దానిని “పరిశుద్ధులు” వర్ణించి, “విధేయత కలిగిన మనుష్యుల సిద్ధాంతము”ను బహుశా అనువాదకులు ఇష్టపడినట్లు సూచించును. అయితే NIV దానిని“పరిశుద్ధ”అని వర్ణిస్తే “విధేయతగల మనుష్యులు” లేక “దేవదూతలు” అని అర్థము చేసికొనుటకు వదిలివేసెను. ఇతర సందర్భాలలో, ఏదైతే ఆయన రెండవ రాకడను వర్ణించునో, స్పష్టముగా గ్రీకు పదము ἄγγελοι (*angeloi*), నుండి “దేవదూతలు,” ఆయనతో వచ్చును (మత్తయి 25:31; మార్కు 8:38; 2 థెస్స. 1:7), మరియు ఈ దూతలు తరచుగా “పరిశుద్ధులు” గా వర్ణించబడి (మార్కు 8:38; లూకా 9:26). బహుశా “పరిశుద్ధులు” అనగా ఇక్కడ దూతలను సూచించును. ఈ అవకాశమునకు బలమును ఇస్తే పౌలు భూమిపై వున్న క్రైస్తవులకు అలాగే యేసుతో పాటు వచ్చే వారికి ఉన్న వ్యత్యాసాలను చూపిస్తున్నాడేమో అన్నట్లు కనబడును.

ఈ వ్యత్యాసము ఖచ్చితముగా నిర్ధారించ కూడదు, కాని వీరు కేవలం దూతలే అనుటకు ఒక బలమైన పోలిక వుంది. Morris దూతలను మరియు పరిశుద్ధులను[15] కలిపి సూచించుటకు సమ్మతించాడు, మరియు J. W. McGarvey మరియు Philip Y. Pendleton పరిశుద్ధులకు మాత్రమే ఉపయోగించాడు.[16] I. Howard Marshall “పరిశుద్ధులను” కలుపుటకు ఒక “కష్టము”ను ఇక్కడ చూచెను. అతడు, “విశ్వాసులు ప్రభువుతో కలిసికొనుట ఆయన రాకడ తర్వాతే కాని ముందుజరగదు” అని చెప్పెను.[17] ఇక్కడ *hagioi* అర్థము ఏదైనా, “విభాగమంతా” యేసుతో “కలిసి” వస్తుంది, మరియు స్పష్టముగా కొందరు పరిశుద్ధులు ఇంకా “సజీవంగా” భూమిపై ఉన్నారు.

**రాకడ, వెయ్యేళ్ల పాలన, మొదలగువాటిని గూర్చి Lindsey యొక్క ఆలోచన.[18]**

అప్పుడు Lindsey

చెబుతాడు



ఈ వచనమును “పారవశ్యవాదులు” ఎలా ఉపయోగిస్తారో Williams వివరించాడు:

> నేటి కాలమందు అనేకమంది క్రైస్తవులచే అనుసరించబడుతున్న అంత్యదినములను గూర్చిన ఒక దృష్టాంతము యేసు రెండు విధములుగా వస్తాడని చూపిస్తుంది: మొదటిది రహస్యములో సంఘమును కొనిపోవుటకు కాగా, రెండవది బహిరంగంగా, అంటే శ్రమకాలము తరువాత (ఈ సిద్ధాంతము ప్రకారము శ్రమలు అనునవి కేవలం లోకము మాత్రమే అనుభవిస్తుంది), లోకమునకు తీర్పు తీర్చుటకు వస్తాడు అని. మొదటి రాకడను పారవశ్యము అని పిలిచారు, ఇది రెండవ ప్రత్యక్షత. “ఎత్తబడుట” అను అర్థమునిచ్చు పదము ఉద్భవించు లాటిన్ సరిసమాన పదమైన (*rapere*) అనునది గ్రీకు పదమైన ἁρπάζω (*harpazō*) నుండి వస్తుంది, దీనిసే పౌలు 4:17లో “మనము కొనిపోబడుదము” అని ప్రయోగిస్తున్నాడు. ఏమైనా, ఆధునిక సిద్ధాంత అర్థములో పౌలు ఈ భావనను ప్రయోగించుట లేదు కాని . . . ఈ వచనము నుండి వెలువడే కొన్ని ఆలోచనల పైనే ఈ సిద్ధాంతము ఆధారపడి ఉంటుంది. తన పరిశుద్ధులతో కూడా కలిసి యేసు రావలసియుంటే, ఆయన వస్తాడు అని ఈ వచనము చెప్పున్నట్లుగా, ఆయన మొదట తన వారికొరకు రావలసిన వాడిగా ఉన్నాడు అని వాదించబడుతుంది. ఈ నేపథ్యమునకు అనుగుణ్యముగా ఉండుటకు అనేకమైన ఇతర వాక్యభాగములు కూడా ప్రతిపాదించబడ్డాయి (మార్కు 13:27; ప్రకటన 11:11), కాని వీటిలో ఏది కూడా, ఆఖరుకు 1 థెస్స. 3:13తో సహా, ఈ వివరణము యొక్క ఔన్నత్యాన్ని భరించలేవు.[19]

యేసు తనతో కూడా దూతలను తీసుకొస్తాడో లేక పరిశుద్ధులను తీసుకొస్తాడో గాని, దేవుడు థెస్సలొనీకయుల **హృదయములను స్థిరపరచి** (బలపరచి, దృఢపరచి) తద్వారా, రాబోవుచున్న ఆ తీర్పులో ఆ క్రైస్తవులు కళంకము లేనిదిగాను పరిశుద్ధమైనది గాను దేవుని ముందు నిలువబెట్టవలెనని ప్రార్థించుచున్నాడు. ఆ ఆఖరు పరీక్ష కొరకు థెస్సలొనీకయులు సిద్ధపడుటలో వారికి సహాయము చేయులాగున దేవుడు పౌలును మరియు అతని అనుచరులను వాడుకొనుచున్నాడు. తన రాకడలో వారు “కళంకము లేనివారు”గా ఉండవలెనని ఆయన దృఢముగా ఆశించాడు.[20]

## అన్వయము

### పరిపక్వత గల ప్రసంగీకుని యొక్క ప్రార్థన

3వ అధ్యాయములో, పౌలు థెస్సలొనీకయలో సంఘమును స్థాపించుటలో గడిపిన కొని మాసములను గూర్చి ఆలోచిస్తున్నాడు (అపొ. 17:1-9 చూడండి). పౌలు ఒక అనుభవం గల ప్రసంగీకుడు, మరియు థెస్సలొనీకయులు విశ్వాసములో ఇంకను బాల్యములోనే ఉన్న క్రైస్తవులు. థెస్సలొనీకయలో సువార్తకు కలిగిన ఆటంకము

వలన, అనుకున్న సమయము కంటే ముందుగానే తన పట్టణమును ఆయన విడువవలసి వచ్చింది, కాబట్టి ఇది ఆయనను కొంచెం కలవర పెట్టింది. మారుమనస్సును పొంది బాల్య దశలో ఉన్న తన ప్రజల పట్ల ఒక అనుభవముగల ప్రసంగీకుడు చూపే శ్రద్ధను ఇక్కడ మనం చూడగలం. పౌలు థెస్సలొనీకయులను గూర్చి చేసిన ప్రార్థన గుర్తు తెలియని ఒక ప్రసంగీకుడు వ్రాసుకున్న ఈ క్రింది ప్రార్థనను పోలినదిగా మనకు కనబడుతుంది:

> సమస్త విషయములలో అరుదైనటువంటి మనుష్యుల యొక్క మనస్సు లేదా హృదయము, నాచేతులలో, ఓ దేవా, నీవు ఉంచావు.
> మనుష్యుని ఆత్మలో పొదిగిన నీ సొంత రూపమును నీవు నాకు అప్పగించావు.
> ఈ దైవికమైన వరమును (సువార్త ద్వారా) రూపముదాల్చుకొనులాగునను పరిపూర్ణపరచుకొనులాగునా నీవు నాకు శక్తిని దయచేసావు.
> దైవికమైన ఈ సృష్టికి నీ వార్తను తెచ్చుట అనునది మహోత్తరమైన పని.
> నీవిచ్చిన ఈ వరము కొలువనాశక్యము కానిదని ఎంచి దానిని నేను మర్యాదగా పట్టుకొనులాగున నాకు కృపను ఇవ్వు.
> నాకు అప్పగింపబడిన నా పనిలో నేను నిమగ్నమవుతుండగా లోతులేని నా ఆత్మను ఈ ఆశ్చర్యం యొక్క లోతులో ఎదగనివ్వు.
> నీ దైవికమైన ప్రేమ ద్వారా నన్ను తెలుసుకొను వారందరూ, నిన్ను తెలుసుకొననివ్వు తద్వారా వారిని దివ్యమైన వారిగా అవ్వనివ్వు.
> ఈ గొప్ప పని విషయంలో, ఓ దేవా, నన్ను యోగ్యునిగా చేయి. EE

## సహోదరులను స్థిరపరచుట మరియు హెచ్చరించుట (3:2-4)

2వ వచనములో, "మిమ్మును స్థిరపరచుటకును, మీ విశ్వాస విషయమై మిమ్మును హెచ్చరించుటకును, మన సహోదరుడును క్రీస్తు సువార్త విషయములో దేవుని పరిచారకుడునైన తిమోతిని పంపితిమి" అని పౌలు వ్రాస్తున్నాడు. థెస్సలొనీకయలోని సంఘము తన శ్రమలను భరించాలనేది పౌలు యొక్క దృఢమైన ఆశయై యున్నది.

వారు అనుభవిస్తున్న శ్రమలను బట్టి థెస్సలొనీకయులు పడిపోతారేమోనని పౌలు భయపడ్డాడు (5వ వచనము). కాబట్టి, ఆ సహోదరులను గూర్చి ఊరికే కలవరపడకుండా, వారికి కొంతమేర సహాయపడుటకు కొంత పని చేసాడు. తన ప్రాణము అపాయములో ఉన్నందున ఆ పట్టణమునకు ఆయన తిరిగి రాగలిగినవాడు కాదు; కాబట్టి ఆ సహోదరుల యొద్దకు తిమోతిని పంపాడు. తిమోతి థెస్సలొనీకయలోని సంఘము వారికి తెలిసినవాడు కాని అక్కడ నివసిస్తున్న యూదులకు పరిచయస్తుడు కాదు. ఆయన నమ్మకమైన పరిచారకుడు, "సహోదరుడును" క్రీస్తు "సువార్త విషయములో దేవుని పరిచారకుడు"

(2వ వచనము). తిమోతి క్రీస్తును గూర్చిన శుభవార్తను, మనుష్యులను రక్షించులాగున క్రీస్తు ఎలా మరణించాడో అనే విషయాలను వారికి చెప్తాడు. పౌలుకు ఉన్న సందిగ్ధతలో నమ్మదగిన పరిష్కారం ఈ తిమోతి.

"స్థిరపరచుటకును మరియు హెచ్చరించుటకును" ఆయన తిమోతిని పంపాడు. ఈ లక్ష్యములను ఆయన ఎలా సాధించగలడు? స్పష్టముగా పరిశుద్ధ గ్రంథము మనకు చెప్పుట లేదు, కాని తిమోతి బహిరంగంగా ప్రసంగించి వ్యక్తిగతంగా వారిని హెచ్చరించులాగున అనేకమైన సభ్యులతో సంభాషించియుంటాడు అని మనము ఊహించగలం.

సంఘమును స్థిరపరచి హెచ్చరించుటకు పౌలు మరియు తిమోతిలు ఆశ కలిగియున్నారు. హెచ్చరికను గూర్చిన అవసరత ఉన్నవారిలో కేవలం థెస్సలొనీకయులు మాత్రమే లేరు. నిజమైన అవసరతలతో ఉన్న ప్రజలు అన్ని సంఘములలో ఉన్నారు. ఆ అవసరతల పట్ల శ్రద్ధ చూపులాగున మనము ఎలాగు ప్రయత్నించగలము? కొందరు దర్శింపబడవలసిన అవసరతలో ఉంటారు. నూతనంగా మారిన వ్యక్తికి కొంత మార్గదర్శకం అవసరం. నూతన సభ్యుడు సంఘ కార్యకలాపాలలో నిమగ్నుడు చేయబడాలి. పౌలు మరియు తిమోతిల వలే మనము కూడా స్థిరపరచుటకును మరియు హెచ్చరించుటకును మన వంతు మనము కష్టపడుదుము గాక, లేనియెడల "మన ప్రయాస . . . వ్యర్థమై పోయెనేమో" (5వ వచనము). EE

## స్థానిక ప్రకటన మరియు బోధ (3:1-4)

థెస్సలొనీకయుల పట్ల ఆయనకున్న అపారమైన శ్రద్ధ వలన, పౌలు వారివద్దకు తిమోతిని పంపాడు. పౌలు తనతో కూడా ఏథెన్సు వరకు వచ్చిన బెరయన్లతో బెరయకు తిరిగి వెళ్లి ఏథెన్సులో ఉన్న తన వద్దకు తిమోతి మరియు సీల అనువారలను పంపమని ఉపదేశించినట్లు అపొస్తలుల కార్యములు పుస్తకములో చెప్పబడింది (అపొ. 17:15). స్పష్టముగా, సీల మరియు తిమోతి ఇద్దరు కూడా తనతో కొరింథీ పట్టణమునకు వెళ్లాలని పౌలు కోరాడు, కాని వారిరువురిలో ఒక్కరిని కూడా తీసికొని వెళ్లలేక పోయాడు. ఏథెన్సులో పౌలు వద్దకు తిమోతి వచ్చాడని మరియు పౌలుచే ఆయన తిరిగి థెస్సలొనీకకు పంపబడ్డాడని అపొస్తలుల కార్యములు పుస్తకములో లూకా చెప్పుటలేదు.

అపొస్తలుల కార్యములు 17:15లో బెరయ సహోదరులతో కలిసి పౌలు ఏథెన్సు పట్టణమునకు వెళ్లి అక్కడ ఒంటరిగా విడువబడ్డాడు. బెరయలో సీల మరియు తిమోతిలను పౌలు వదిలాడు. తన వద్దకు త్వరగా రమ్మని సీల మరియు తిమోతిలకు చెప్పవలసినదిగా పౌలు బెరయన్లకు చెప్పాడు (అపొ. 17:15). ఏథెన్సు వారలకు పౌలు ప్రకటించిన తరువాత, ఆయన కొరింథీకు వెళ్లాడు (అపొ. 18:1), మరియు అక్కడ సీల మరియు తిమోతిలో మాసిదోనియాలో ఆయనను కలిసారు (అపొ. 18:5). ఏథెన్సులో ఉన్న పౌలుతో కూడా ఉండుటకు తిమోతి వచ్చాడని వాక్యము

స్పష్టముగా తెలుపుతుంది (1, 2 వచనములు), కాని ఆయన థెస్సలొనీకకు తిరిగి పంపబడ్డాడు. ఇక్కడ ఎటువంటి విరుద్ధము ఏది లేదు. అపొస్తలుల కార్యములు పుస్తకములో, లూకా ఈ పుస్తకమును వ్రాయుట యొక్క ఉద్దేశములో లేనందున తిమోతి ఏథెన్సుకు వెళ్లడము మరియు అక్కడనుండి థెస్సలొనీకకు తిరిగి రావడము అను విషయములను ప్రస్తావించలేదు. అయినప్పటికీ, థెస్సలొనీకయులకు పౌలు వ్రాసిన ఉద్దేశములో ఇది ప్రాముఖ్యమైనదే.

ఏథెన్సులో తిమోతి వచ్చిన తరువాత, తిమోతి తిరిగి థెస్సలొనీకకు వెళ్లవలసినదిగా ఉన్నదని పౌలు మరియు తిమోతి ఇద్దరు ఏకీభవించారు. తదుపరి కొంత సమయము తరువాత, పౌలు మాసిదోనియాకు వెళ్లాడు. అపొస్తలుల కార్యములు పుస్తకములో వివరణాత్మకమైన నివేదిక లేనందున, సువార్తికుల యొక్క కార్యములను ఖచ్చితముగా మరలా నిర్మించడం చాలా కష్టం. కాని, పౌలు కొరింథీలో ఉన్నప్పుడు సీల మరియు తిమోతి అనువారలు ఇద్దరు ఆఖరుకు ఆయనను కలుసుకున్నారని మనకు తెలుస్తుంది మరియు వారు మాసిదోనియా నుండి వచ్చినట్లు చూడగలం (అపొ. 18:5).

పౌలు తిమోతిని థెస్సలొనీకకు పంపుటలో, స్థానిక ప్రకటన మరియు బోధకు గల కొన్ని ఉద్దేశములను మనము చూడగలం.

*శ్రద్ధ కలిగి సేవించుట.* థెస్సలొనీకయుల పట్ల పౌలుకు ఉన్న నిజమైన శ్రద్ధ ఫలితమే థెస్సలొనీకకు తిమోతి వచ్చుటకు కారణం. "ఇక సహింపజాలక" అని పౌలు చెప్పిన మాటలో ఆయనకున్న లోతైన భావములు కనబడుతున్నాయి. తన ప్రకటన మరియు బోధలో, వారి పట్ల ఆయనకున్న అమితమైన శ్రద్ధ భారముతో ఆయన కనబడుతున్నాడు.

క్రీస్తు యొక్క సువార్తలో నిజమైన సహోదరునిలా మరియు దేవుని సేవకునిలా, తిమోతి పౌలు యొక్క శ్రద్ధను పంచుకొని థెస్సలొనీకకు వెళ్లుటకు ఆశతో ఉన్నాడు. ఇంకొక విధంగా చెప్పాలంటే, అవసరత ఉన్న సమయములో వారికి సహాయపడుటకు ఆయన వెళ్లాడు, ఏదో ఆయన ఒక ఉద్యోగం వెతుక్కుంటూ వెళ్లలేదు కాని పనిని చేయుట ఆయన ఆనందించాడు గనుక అక్కడకు వెళ్లాడు. ప్రేమతోను దయతోను ఆయన నడిపింపబడ్డాడు.

*ఇతరులను విశ్వాసములో స్థిరపరచుట.* చాలా ఇటీవలే థెస్సలొనీకయుల సంఘము స్థాపించబడినది గనుక, థెస్సలొనీకయులు తమ విశ్వాసమందు ఇంకా బాల్యదశలోనే ఉన్నాడు. వారిని స్థిరులుగా చేసి, వారిని బలపరచులాగున, వారి విశ్వాసములో వారిని స్థిరపరచులాగున ఇంకొకరి సహాయము థెస్సలొనీకయులకు అవసరమైయున్నది. వారు అనుసరిస్తున్న క్రైస్తవ జీవితంలో వారి స్థానాన్ని పదిలపరచుటకు తిమోతి ప్రయత్నించాడు.

*ఇతరులను ఆదరించుటకు ఎదురుచూచుట.* "ప్రోత్సహించు" అను పదమునకు ప్రయోగించబడిన గ్రీకు పదము παρακαλέω (*parakaleō*)ను "హెచ్చరించు" అని

కూడా అనువదించవచ్చు. వారి విశ్వాసము వలన వారు గొప్ప శ్రమలను అనుభవిస్తున్నారు. కాబట్టి వారికి ఆదరణ, ప్రోత్సాహం, మరియు స్థిరపరచగలిగిన సరియైన నడిపింపు అవసరమైయున్నది.

కాబట్టి, వేదనతోను బాధతోనూ చుట్టుముట్టబడిన యౌవన క్రైస్తవుల వద్దకు తిమోతి వచ్చాడు, వారందరు అప్పటికే హింసాకాండ అనే బలమైన సుత్తినుండియు మరియు కత్తినుండియు యుద్ధ గాయములను పొందియున్నారు. విశ్వాసములో మంచి పోరాటమును పోరాడమని ప్రోత్సహించబడటం పైనే ఇక్కడ తిమోతి యొక్క దృష్టి నిలిచియుంది. ప్రసంగీకుడు "ఆదరింపబడుతున్నవారిని బాధపెట్టాలి మరియు బాధలలో ఉన్నవారిని ఆదరించాలి" అని ప్రాచీన ప్రసంగీకులు చెప్పేవారు. స్పష్టంగా, బాధించుటకు ఆదరింపబడుతున్నఅనేకమంది తిమోతికి లేరు కాని, ఆదరించుటకుగాను బాధపడే అనేకులు ఆయనకు ఉండినారు. EC

## యౌవన సంఘము విషయములో పౌలునకు ఉండిన భయములు (3:5)

5వ వచనములో పౌలు వ్రాస్తూ, "ఇందుచేత నేనును సహింపజాలక, శోధకుడు మిమ్మును ఒకవేళ శోధించునేమో అనియు, మా ప్రయాసము వ్యర్థమైపోయెనేమో అనియు, మీ విశ్వాసమును తెలిసికొనవలెనని అతని పంపితిని" అని అంటున్నాడు. థెస్సలొనీకయులు పడిపోతారేమోనని పౌలు చాలా ఆందోళన చెందాడు. వారు క్రీస్తులో ఇంకను వారు ఆత్మ సంబంధమైన పాల యొక్క అవసరత ఉన్న "పాలుత్రాగు శిశువులు"గానే ఉన్నారు (హెబ్రీ. 5:12). వారిపట్ల ఆయనకు మాతృపరమైన మరియు పితృపరమైన భావములు ఉన్నాయి (2:7, 11), కాని వారు అనాధలుగా ఉన్నారు (2:17). వారు యౌవనులు, విడువబడినవారు, మరియు హింసను అనుభవించినవారు, కనుక క్రీస్తు నుండి వైదొలగుటకు మరియు వదిలివేయుటకు ఆస్కారము వారికి ఉన్నది.

ఇక్కడ పౌలు "శోధకుడు" అని ప్రస్తావిస్తున్నవాడు అపవాది. యేసు అపవాది చేత శోధించబడ్డాడు. పేతురు వ్రాస్తూ, "మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు" అని అంటున్నాడు (1 పేతురు 5:8). తన పని చేయుటకు అపవాది మనుష్యులను ఉపయోగించుకుంటుంది (అపొ. 17:5; 1 థెస్స. 2:14 చూడండి). ఈ యౌవన సంఘము సాతాను మరియు దాని అనుచరుల చేత దాడి చేయబడినప్పుడు స్థిరముగా నిలువబడుటకు సామర్థ్యము దానికి లేదని పౌలు భయపడ్డాడు.

శోధన త్వరితముగానే రాబోవుతున్నదని ఎరిగినవాడై, వారు "శ్రమలను అనుభవించుటకు" నియమింపబడినవారు అని పౌలు మరలా మరలా ("మీతో ముందుగా చెప్పితిమి") వారితో చెప్పాడు (4వ వచనము). కొన్నిసార్లు మన శ్రమ అనునది భౌతికపరమైనదిగా ఉంటుంది (అపొ. 16:22; 17:6 చూడండి). కొన్నిసార్లు అది మానసికపరమైనదిగా ఉంటుంది (యోహాను 15:19 చూడండి). అది

ఎటువంటిదైనప్పటికీ, శ్రమ అనునది ఎల్లప్పుడూ ఉంటుంది. "క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించువారందరు హింసపొందుదురు" (2 తిమోతి 3:12).

నేటికాలమందు సంఘములో ఉన్న అధికమైన సభ్యులు మరెక్కువగా పౌలు వలె ఉండాలి. నూతనంగా మార్పుచెందినవారి పట్ల మనము శ్రద్ధ కలిగియున్నామా? వారిని తెలుసుకొని వారితో స్నేహం చేస్తున్నామా? వారికొరకు ప్రార్థిస్తూ వారికి బోధిస్తున్నామా? పౌలు ఏ విధంగా అయితే థెస్సలొనీకయుల పట్ల శ్రద్ధ కలిగియుండి వారిని హెచ్చరించాడో, మన సంఘములలో ఉన్న నూతన సభ్యుల పట్ల మనం శ్రద్ధ చూపుతూ, శ్రమలలో వారిని నడిపిస్తూ వారిని ప్రోత్సహించేవారముగా ఉండాలి. EE

## శోధన వచ్చినప్పుడు (3:2-5)

థెస్సలొనీకయ నుండి త్వరితముగా పౌలు వెళ్లిపోయిన తరువాత, శ్రమ కొనసాగింది. దుర్మార్గమైన శత్రువుచేత, దుష్ట మనుషుల చేత, బహుశ క్రైస్తవ్యమును వ్యతిరేకించిన యూదుల చేత కూడా, ఈ యౌవన సంఘము పట్టబడింది. శ్రమలనబడే ఈ అగ్ని మధ్యలో ఈ సంఘము ఎలా కొనసాగుతుందో అని ఆలోచించకుండా పౌలు ఉండలేక పోయాడు.

ఈ వాక్యభాగములో, శ్రమల యొక్క ఉద్దేశమును తెలుపుట ద్వారా పౌలు వారిని ప్రోత్సహించాడు. వారు ఎదుర్కొన్న కష్టముల వంటి కష్టములు మనలో చాలా మంది ఎదుర్కొనక పోయినప్పటికీ, మనము ఎదుర్కొంటున్న విశిష్టమైన ఒత్తిడి మరియు శ్రమల నుండి మనము ఎలా జయశీలులముగా ఉండగలమో ఈ బోధ మనకు సహాయము చేస్తుంది.

*శ్రమ అనునది ప్రణాళికలో ఒక భాగము.* ఏది కూడా తానంతట అదే ఊరకే సంభవించదు. దేవుడు అది జరుగులాగున అనుమతిస్తాడు లేదా జరిగేలా చేస్తాడు. థెస్సలొనీకయులు శ్రమలను అనుభవించుటకు "నియమింపబడినవారు" అని పౌలు అన్నాడు. అమాయకులైన చంటిబిడ్డలు చంపబడకుండునట్లు దేవుడు తన కుమారుని ఈ లోకములోనికి తీసుకొనిరాకున్నట్లయితే, ఇటువంటి లోకములో ఆయన యొక్క పిల్లలు సాతాను యొక్క దాడిని ఎదుర్కొనకుండా జీవించగలిగేవారు కాదు అనేది వాస్తవికమైన విషయం.

పౌలు థెస్సలొనీకయులతో ఉన్నప్పుడు, రాబోయే శ్రమలను గూర్చి ఆయన వారికి ముందుగానే హెచ్చరిక చేసాడు. ఆయన చెప్పిన వాటిని వారు జ్ఞాపకముంచుకొంటారు అని ఆయన వారితో చెప్పాడు. ఆయన ప్రకటిస్తూ వెళ్లిన ప్రతిచోటా, సువార్తకు వ్యతిరేకత లేచింది. శ్రమను గూర్చి ఆయన చేసిన బోధ బహుశ నూతనంగా మారిన వారికి ఆయన ఇచ్చిన ప్రామాణికమైన ఉపదేశం అయి ఉంటుంది.

*శ్రమ మనలను కదల్చకూడదు.* క్రీస్తు కొరకు జీవించుట అనే మహిమాయుక్తమైన ఉద్దేశమునుండి మనలను పైదొలగేలా చేయునట్లు మనము శ్రమలకు అవకాశం ఇవ్వకూడదు. 3వ వచనమును గూర్చి, Raymond C. Kelcy వ్రాస్తూ:

[కదిలింపబడుట] అని అనువదింపబడిన పదము ఉద్భవించిన క్రియా రూపమునకు అసలైన అర్థము "యిచ్చకములాడుట," లేదా"ఢంబములు చెప్పుట," లేదా"తోక ఆడించుట" అని. కొంత మంది అబద్ద బోధకులు, ఢంబముతో, స్నేహభావము కనబరుస్తూ, ఏ విధంగానైతే కుక్క స్నేహము కొరకు ఎదురు చూచేటప్పుడు తన తోకను ఆడిస్తుందో, అలాగే థెస్సలొనీకయులను వారి విశ్వాసమునుండి కదిలిస్తారేమోనని పౌలు ఆందోళన చెందాడు.[21]

రాబోవుచున్న శ్రమల మూలముగా వారు కలవర పడకూడదు లేదా మోసగింపబడకూడదు.

*దేవుడు శ్రమల నుండి మంచిని రాబట్టగలడు.* తన కొరకు జీవించాలనే మన ప్రతిపాదనలను బలపరచుటకు దేవుడు ఈ శోధనలను ఉపయోగిస్తాడు. "వెన్నతో నిండిన గుట్టమీద ఎద్దును పదును చేయలేవు" అని రైతులు చాలా కాలంగా చెప్తున్న మాట.

ఈ యౌవన సంఘమునకు శ్రమ వస్తుందని పౌలుకు తెలుసు, మరియు కొంత ప్రోత్సాహాన్ని వారు పొందుటకు ఇది దోహదపడుతుంది. ఆయన మాటలు చాలా సూటిగా ఉన్నాయి: మనము శ్రమ కొరకు నియమింపబడినవారము, అది మనలను పైదొలగించునట్లు మనము దానికి అవకాశమివ్వకూడదు, మరియు దాని నుండి దేవుడు తేగలిగే మంచిని మనము చూడాలి.

క్రీస్తునందు మనకున్న విశ్వాసము అగ్ని వంటి పరీక్షకు వచ్చినప్పుడు మనము ఈ సత్యములను జ్ఞాపకము చేసుకోవాలి. EC

## సహోదరుల పట్ల శ్రద్ధ (3:1-8)

ఒకరి భౌగోళిక కుటుంబములో వచ్చే విజయము లేదా విషాదము అనునది ఒక త్వరిత ఆశక్తికి మరియు భావోద్వేగ స్పందనకు మూలముగా ఉంటుంది. సాధారణంగా, ఒక వ్యక్తికి తన జీవితకాలమంతటిలో తన కుటుంబ సభ్యులే బాధ్యత తీసికొనవలసినవారిగా ఉంటారు. ఈ శ్రద్ధను మనలో ఎవరు కూడా ఎప్పుడు నిర్లక్ష్యము చేయకూడదు.

దేవుడు సంఘమును వివరించాలని అనుకున్నప్పుడు, తన అనుచరుల యొక్క సంబంధములను మరియు ప్రవర్తనలను వివరించుటకు సమానమైన వ్యవస్థగా కుటుంబమును ఎన్నుకున్నాడు. ఈ కారణముచేత, క్రీస్తునందు మన సహోదరీసహోదరుల పట్ల, ఈ కుటుంబ అనుబంధాలను అన్వయించి, ఎలా ఆలోచించాలి, ఎలా ప్రవర్తించాలి అనే విషయమై చాలా నేర్చుకొనవచ్చు.

3వ అధ్యాయము మొదటి రెండు అధ్యాయముల యొక్క ఆలోచనలను కొనసాగిస్తూ, తమ మునుపటి విద్యార్థులతో పౌలు, సీల మరియు తిమోతిలకున్న అనుబంధాలను తిరిగి జ్ఞాపకము చేసుకుంటుంది. అన్యులైన థెస్సలొనీకయులు తమ క్రైస్తవ జీవితమును ఎలా ఆరంభించారో అనే విషయమై వారు ఎలా కృతజ్ఞులుగా

ఉన్నారో, వారి ప్రస్తుత సంక్షేమమును గూర్చి కూడా అంతే శ్రద్ధకలిగి వారు ఉన్నారు. ఎందుకు ఈ శ్రద్ధ అంత లోతుగా ఉంది? ప్రసంగీకులు ఈ నూతన క్రైస్తవులను తమ సొంత కుటుంబ సభ్యులుగా చూసారు, ఎందుకంటే వారు దేవుని కుటుంబములో భాగమైయున్నారు.

ఆశక్తిని గూర్చి 3:1-8లో ఇవ్వబడిన భావములను మనము అధ్యయనం చేసినప్పుడు, దేవుని కుటుంబము పట్ల మనము ఎటువంటి శ్రద్ధ కలిగి ఉండాలో నేర్చుకొనగలము. ఆత్మసంబంధమైన మన సహోదరీసహోదరులపట్ల మనము ఎటువంటి శ్రద్ధను చూపాలి?

*వారితో సంబంధమును కొనసాగించండి* (3:1-4). మనము మన కుటుంబ సభ్యులను విడిచినప్పుడు లేదా వారు మనలను విడిచినప్పుడు, వారిపట్ల మనకున్న ఆశక్తి కొనసాగుతుంది. అనేక విధాలుగా వారు మనకు ప్రధానులుగా అవుతారు; ఎందుకంటే మనం వేరు చేయబడ్డాము, మనము అనుకున్నట్లుగా వారికి సహాయపడుటకు శక్తిలేనివారముగా మనము అనుకుంటాం. ఇదే విధంగా, మనము వారితో ఉన్నను లేదా వారినుండి వేరైపోయినను, మన సహోదరుల యొక్క సంక్షేమమును గూర్చి మనం బాధ్యత కలిగి ఉండాలి.

అపొస్తలుల కార్యములు 17వ అధ్యాయము థెస్సలొనీకయలో ఉన్న యూదులచే క్రైస్తవ బోధకులు పొందిన వేదనను నమోదుచేస్తుంది. ఈ యూదులు పౌలు మరియు ఇతరులతో కలిసి వివాదములను సృష్టించుటకు గాను బెరయ వరకు వెళ్లారు. పౌలు యొక్క సంక్షేమమును గూర్చి వారి శ్రద్ధను బట్టి, సహోదరులు ఆయనను ఏథెన్సు పట్టణమునకు ఆయనను తీసుకెళ్లారు, అక్కడ ఆయన తన జతపనివారల నుండి వేరుచేయబడినవాడై ఒంటరిగానే ఉన్నాడు.

మునుపటి రెండు పట్టణముల నుండి తోలివేబడినవాడై తెలియని ఒక పట్టణములో అపరిచితునిగా ఉంటూ, పౌలు తన సొంత క్షేమమును గూర్చి ఆశ్చర్యపడుతూ తన సొంత సంరక్షణ మరియు ఆదరణ నిమిత్తము తన జతపనివారలు తనతో తిరిగి జతచేయబడుటకంటే మరియెక్కువ ఆయన ఆశించి ఉండడు. అయినప్పటికీ, ఆయన యొక్క ప్రధానమైన ఆలోచన థెస్సలొనీకయలో ఉన్న బాల్య సంఘము, అది బహిరంగ విద్వేషముతోనూ యూదుల యొక్క అసూయతోనూ చుట్టుముట్టబడింది.

తిమోతి దేవుని తోటి పనివాడు అలాగే తనతో కూడా తోటిపనివాడు అని గ్రహించి, థెస్సలొనీకయుల మధ్య దేవుని పనిని - అనగా, "మిమ్మును స్థిరపరచుటకును, మీ విశ్వాసము విషయమై మిమ్మును హెచ్చరించుటకును" అని - ముగించు నిమిత్తము పౌలు తిమోతిని తిరిగి పంపాడు (3:1-4). తన సహోదరునిగా తిమోతి ఈ యౌవన క్రైస్తవుల విషయములో తనకున్న అదే ఆత్మీయ సంక్షేమాన్ని కనబరుస్తాడని పౌలు భావించాడు. ఫిలిప్పీయులకు 2:20లో పౌలు తిమోతిని గూర్చి మాట్లాడుతూ "మీ క్షేమవిషయమై నిజముగా చింతించువాడు అతని వంటివాడెవడును నాయొద్ద లేడు"

అని అంటున్నాడు.

దేవుని పని చేయుటలో పౌలు యొక్క విధానము కేవలం సంఘస్థాపన నిమిత్తము పట్టణములను దర్శించుట మాత్రమే కాదు, కాని ఉత్తరముల ద్వారా మరియు వ్యక్తిగత సందర్శనల ద్వారా వారితో సంబంధమును కలిగియుండి నూతనంగా మారినటువంటి వారిని కట్టుటకు తానంతట తానుగా లేదా ఇతరుల ద్వారా కూడా వారికి సహాయం చేయడం కూడా ఆయన విధానమే. తరచూ కష్టతరమైన సందర్భములలో, సంఘములు స్థాపించబడుట మరియు నిర్వహించబడుటను గూర్చిన విలువైన ఉదాహరణలు క్రొత్తనిబంధన పత్రికలు మనకు అందిస్తున్నాయి.

యౌవన సంఘములు ఈ లోకములో వారు అనుభవించే అనేక పోరాటములను ఎదుర్కొనే విషయములో వాటికి సహాయపడుటకు అక్కడకు ప్రయాణించుటకు అనేకులైన సహోదరులు ఉండుట ఎంతటి ఆశీర్వాదకరము! మనము సహోదరుల నుండి వేరుచేయబడినప్పుడు వారిలో క్షేమమును గూర్చి ఆలోచించేవారు ఉండుట, వారి ఆత్మీయ పురోగతిలో సహాయపడేవారు ఉండుట ఎంతటి ఆశీర్వాదకరము! కొంతకాలము వారిని దర్శించి ఇతర స్థలములకు ప్రయాణించినప్పుడు అదే ఆశక్తిని వారిపట్ల కలిగియుండి, పత్రికల ద్వారా వారికి సందేశములను పంపుతూ ఇతరులు అక్కడకు వ్యక్తిగత సందర్శనలు చేయునిమిత్తము వారిని ప్రోత్సహించి ఆ సహోదరులను స్థిరులను చేయుటలో సహాయపడే వారు ఉండుట ఎంతటి ఆశీర్వాదకరము!

*వ్యతిరేకతను ఎదురుచూచుటకు ఇతరులను హెచ్చరించు* (3:2-4). థెస్సలొనీకయులు క్రైస్తవులు అయినప్పుడు, దేవుని ఎదురించు వారినుండి వ్యతిరేకతను ఎదురుచూడవలసినదిగా వారు ఆదేశించబడ్డారు. నిజమైన దేవుని వారు విడనాడుటకు సాతాను నిర్వహించే వ్యతిరేకతను తిప్పికొట్టు నిమిత్తము ఈ ప్రజలు సిద్ధపడుటకు పౌలు, సీల, మరియు తిమోతిలు చేసిన బోధ సహాయపడింది. వారి మార్పు తరువాత వచ్చిన శ్రమలను అనుభవించుటకు ఈ బోధ వారిని సిద్ధము చేసింది. వారి బోధలను క్రైస్తవులకు ఈ పత్రిక జ్ఞాపకము చేసింది. తిమోతి కూడా శ్రమను ఎదురుచూచుటకు వారికి జ్ఞాపకము చేసాడు అనుటలో ఎట్టి సందేహము లేదు.

క్రైస్తవులుగా అగుటకు మనము ప్రజలకు బోధించేటప్పుడు బహుశ, వారు దుష్టశక్తులను విడిచినప్పుడు ఆ శక్తులు వారికి వ్యతిరేకంగా పనిచేస్తాయి అనే విషయమును వారికి చెప్పడంలో మనం విఫలమవుతుంటాం. సాతాను యొక్క సేవకుల నుండి వారు దాడులను అనుభవిస్తారు. ఈ దాడులు నిరాశ రూపంలో, హేళన, విడనాడబడుట, భౌతిక హింస, నింద, లేదా దేవుని విధానములకు అనేక నష్టాలు మరియు సాతాను విధానాలకు అనేక ఆకర్షణలు ఉంటాయనే వంటి సలహాల రూపంలో కూడా వస్తాయి.

ఇతరులను మెప్పించుటకు ప్రజలు "మార్పుచెందితే," అప్పుడు సాధారణంగా

సాతానుకు దాసులుగా ఉన్నవారే అధిక సంఖ్యలో ఉన్నారనే విషయాన్ని వారు గ్రహించగా వారి విశ్వాస్యతకు తీవ్రమైన సవాలును వారు ఎదుర్కొంటారు. వారు దేవుని మాత్రమే మెప్పించుటకు మార్పుచెంది ఉంటే, అప్పుడు అపవాది వారిని ప్రభావితం చేయుటకుగాను ఇతరులను వాడినప్పుడు, వారు దేవునిపై ఆధారపడిన కొలదీ వారి విశ్వాసము అంత పటిష్టమౌతుంది. మనుష్యుల మెప్పు పొందుట కంటే దేవుని మెప్పు పొందుట శ్రేష్ఠమని రెండవ అధ్యాయములో రచయితలు వివరించబడిన విధానము యొక్క జ్ఞానమును ఇది సూచిస్తుంది. క్రైస్తవులు సువార్తకు పాత్రులుగాను మరియు దేవునికి దాసులుగాను ఉన్నారు, వారు తమ సొంత అనుచరుల కోసం చూచుకొనకూడదనే ఆలోచనను క్రైస్తవ బోధకులు ఉద్ఘాటించాలి. బోధకుల యొక్క ప్రవర్తన ఇతరులకు ఆకర్షణీయంగా మరియు ఆకట్టుకొనే విధంగా ఉండగా, ఈ ప్రవర్తన యొక్క పురికొల్పు దేవుని యొక్క కృప వలననే కలుగుతుంది, మరియు దైవికమైన ప్రవర్తనకు ఒక నిజమైన మాదిరి యేసు.

*ఇతరుల యొక్క విశ్వాసమును గూర్చి కనుగొనుము* (3:5). మన కుటుంబీకుల మరియు దేవుని కుటుంబములోని సభ్యుల భౌతిక సంరక్షణ పట్ల మనం సహజంగానే శ్రద్ధ కలిగి ఉంటాము. వీటి కంటే అతి ప్రాముఖ్యమైనది వారి ఆత్మీయ రక్షణ, వారి ఆత్మల యొక్క నిత్య సంక్షేమం.

థెస్సలొనీకయలోని నూతన క్రైస్తవుల నుండి ఆయన వేరుచేయబడినప్పుడు, పౌలు తన సొంత భౌతిక రక్షణ కొరకు భయపడలేదు కానీ, ఆ నూతన క్రైస్తవుల యొక్క ఆత్మల విషయమై ఎక్కువ భయపడ్డాడు. వారు ఎలా నడుచుకొంటున్నారో అనే విషయమై ఆయన ఆశ్చర్యపడకుండా ఉండలేకపోయాడు, కాబట్టి వారికి సహాయమును చేయుటకు మరియు వారి ఆత్మీయ స్థితిని గూర్చిన ఖచ్చితమైన సందేశముతో తిరిగి తన వద్దకు వచ్చుటకు తిమోతిని పంపాడు. ఈ క్రైస్తవులను గూర్చి ఆయన తెలుసుకోవాలనుకున్నాడు!

దేవుని ముందు ఇతర ఆత్మల యొక్క సంక్షేమం విషయంలో మనకు ఇటువంటి వైఖరే ఉందా? దానిని కనుగొనమని మనం ప్రజలను అడుగుతున్నామా? వారి యొక్క సంక్షేమం మనకు చాలా అవసరమైన విషయం అని ఇతరులకు మనం వ్యక్తపరుస్తున్నామా? నా విశ్వాసమును గూర్చి మరియు నా కుటుంబ విశ్వాసమును గూర్చి లేదా ఈ సంఘము యొక్క విశ్వాసమును గూర్చి బేరీజు తీసుకొనమని నాతోటి క్రైస్తవుడు మరొకరిని నా వద్దకు పంపినట్లయితే, అది నాకు ఎటువంటి ప్రోత్సాహాన్ని ఇస్తుంది కదా!

*సువార్తను పంచుకొనుము* (3:6-8). కుటుంబ సభ్యులను గూర్చిన శుభవార్త మనకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుంది. అది వార్తాపత్రికలలో ఉండకపోవచ్చు, కాని దేవుడు దానిని ఎరుగును మరియు మానవ బంధువులతో పాటు ఆయన కూడా చాలా సంతోషిస్తాడు. ఆత్మీయ విశ్వాస్యత మరియు అభివృద్ధి అనేవి మనం ఎక్కువగా పరిగణించవలసిన విధమైన వార్తలు. కాదంటారా?

తిమోతి థెస్సలొనీకయ నుండి ఒక శుభవార్తతో తిరిగివచ్చాడు - గొప్ప వార్త! సహోదరుల మధ్య విశ్వాసము మరియు ప్రేమ వర్ధిల్లుతున్నాయి! తమ బోధకులు వారిని కోల్పోయినట్లుగా భావిస్తున్న మాదిరిగానే వారు కూడా తమ బోధకులను పోగొట్టుకున్నట్లుగా భావిస్తున్నారు!పౌలు మరియు తన తోటి పనివారు అనుభవిస్తున్న వ్యతిరేకత మరియు శ్రమల నడుమ ఈ శుభవార్త వారికి గొప్ప ఆదరణను ఇచ్చింది.

అపొస్తలులు థెస్సలొనీకయుల యొక్క శ్రమలలో పాలు పంచుకున్నారు, అలాగే విశ్వాసము మరియు ప్రేమల ద్వారా దేవుడు దయచేసే ఆదరణలో కూడా వారు పాలు పొందారు. క్రైస్తవులు ఇక్కట్లను అనుభవిస్తారని మరియు అవి వారికి విచారాన్ని, నిరాశను, మరియు నిరుత్సాహాన్ని కలిగిస్తాయని దేవునికి తెలుసు. ఈ విధంగా ఇక్కట్లతో ఉన్నఆత్మలకు విశ్వాసము మరియు ప్రేమలు కొంచెం ఊతనిచ్చి అట్టి విపత్కర పరిస్థితుల నుండి అవి వారిని ముందుకు నడిపించగలవని కూడా దేవునికి తెలుసు. దేవునిలో విశ్వాసలేమి అనేది అభద్రతను మరియు దిగులును కలిగిస్తుంది. ప్రేమ లేమి ఒంటరితనమునకును మరియు నిరుత్సాహానికి దారితీస్తుంది.

దేవునిపై ఆధారపడునట్లు ప్రజలకు సహాయపడుట అనునది చాలా విలువైన పని మరియు ఇది అనిశ్చితమైన లోకంలో జీవిస్తున్న ప్రజలకు ఇది నిరీక్షణను ఇస్తుంది. దేవుని మరియు తమ తోటివారిని ప్రేమించుటకు ప్రజలకు సహాయపడటం అనునది వారి ఆత్మలను నూతనపరచి ఉపయోగకరమైన జీవితములను ఉత్పన్నం చేయగలదు. దీనిని మన క్రైస్తవ కార్యకలాపాలలో భాగము చేయడం అనేది విలువైన జీవితములను, ఆరోగ్యవంతమైన కుటుంబాలను, మరియు బలమైన సంఘాలను నిర్మించగలదు.

ఇతరులను గూర్చిన శుభవార్తను వినడం అంటే పౌలు మరియు ఏథెన్సులో ఉన్న తన తోటిపనివారందరికి కొంత ఉత్సుకతను ఇచ్చింది! “మేము బ్రదికినట్టే” (3:8) అని ఆయన అంటాడు. ఇది నిజంగా “బ్రదుకుట”: సాతాను పంపగల అత్యంతబలమైన వ్యతిరేకతల మధ్య నూతన క్రైస్తవులు విశ్వాసముతో దేవుని పక్షముగా జీవిస్తున్నారు అనునదియే! మనము ఇతరుల దీర్ఘశాంతమును ఆనందిస్తూ వారిని అభినందిస్తున్నామా? వారి యొక్క విశ్వాస్యత నిజముగా మనకు కొంత ఊతనిస్తుందని వారికి తెలుసా? ఈ విధమైన వైఖరి అలవరచుకొని దానిని వృద్ధి చేసుకొనిన యెడల మనము మంచి ప్రజలమవుతాము, వారు కూడా మంచి ప్రజలవుతారు!

*ముగింపు.* థెస్సలొనీకయలో వారి సమయం ముగిసిన తరువాత బోధకులచే వేరుపరచబడుట, ఒంటరితనం, మరియు సమాచార లోపం అనే సమస్యలు ఎదుర్కొనబడ్డాయి, కాని వారు ఆ పట్టణములో ఉన్న యౌవన పరిశుద్ధుల పట్ల వారికున్న శ్రద్ధను మాత్రం అలానే ఉంచుకొనగలిగారు. నూతనంగా మార్పుచెందిన వారిని గూర్చిన శుభవార్త వినడం చాలా ఆశక్తికరంగా ఉంటుంది, మరియు వారు

కృతజ్ఞతా మాటలతో వారికి తిరిగి పత్రికను వ్రాసారు.

వేరుచేయబడుట, ఒంటరితనం మరియు సమాచార లోపము వలన మనము కూడా చాలా తీవ్రంగా ఇబ్బంది పడవచ్చు. దేవుని బిడ్డల యొక్క సంక్షేమం విషయంలో ఆశక్తి ఉంటే అది మానవ కష్టములను అధిగమించి మనకును మరియు ఇతరులకును ఆదరణను మరియు ఆనందమును తెస్తుంది. దేవుడు తన బిడ్డలపట్ల కలిగియున్న శ్రద్ధను తన ప్రజలు ప్రతిబింబించి దానియందు ఆనందించాలని దేవుడు అనుకుంటున్నాడు. దేవుని కుటుంబము అత్యంత సన్నిహితమైన కుటుంబం కావచ్చు - అది వేరుచేయబడిన సమయములలో కూడా. దేవుని ప్రజలను గూర్చిన శుభవార్తను మనం వెదకాలి మరియు దానిని పంచాలి. TP

## ఒకరినొకరు ప్రోత్సహించుకొనుట (3:6-10)

ఎటువంటి నివేదికను తిమోతి పౌలుకు తెచ్చాడు (3:6-10)? ఆయన మంచి నివేదికను తెచ్చాడు. వారి విశ్వాస్యతను బట్టి ఆయన ఆదరించబడ్డాడు అని పౌలు అన్నాడు. వారు ప్రభువుకు నమ్మకంగా జీవిస్తున్నట్లయితే, ఆయన నిజంగా “బ్రదికినట్టే” అని అన్నాడు. మరొకసారి వారి ముఖములను చూడాలని పౌలు రేయింబవళ్లు ప్రార్థిస్తున్నాడు.

థెస్సలొనీకయులకు సువార్త తేబడినప్పుడు, వారు ఒక గొప్ప వరము ఇయ్యబడ్డారు. ఇప్పుడు, పౌలు కొరకు అర్థవంతమైన కార్యమును ఒకటి చేయుటకు థెస్సలొనీకయులకు సమయం ఆసన్నమైంది. ఆ గొప్ప అపొస్తలునికి వీరు ఏమి చేయగలరు? వారు పౌలుకు చేసినది క్రైస్తవులు అందరు ఒకరికొకరు చెసుకొనవలసిన వారిగా ఉన్నారు. వారు ఆయనను ప్రోత్సహించారు.

మనము ఇతరులను ఏ విధంగా ప్రోత్సాహించగలము?

*ఒకరినొకరు జ్ఞాపకము చేసికొనుట ద్వారా.* థెస్సలొనీకయలోని సంఘమును గూర్చిన మాట కొరకై పౌలు తిమోతి కొరకు ఆశక్తితో ఎదురు చూసాడు. తిమోతి తిరిగి వచ్చినప్పుడు, వారు ఆయనను ఎల్లప్పుడూ జ్ఞాపకము చేసుకుంటున్నారు అని పౌలు తెలుపబడ్డాడు. ఆయనను వారు తమ హృదయములయందు ఉంచుకున్నారు. మన సహోదరులు మనలను జ్ఞాపకము చేసుకుంటున్నారు అని తెలుసుకొనడం చాలా మంచిది.

*కలిసి ఉండుటకు ఎదురు చూచుట ద్వారా.* థెస్సలొనీకయులు ఆయన చూచుటకు ఎదురు చూస్తున్నారని కూడా పౌలు చెప్పబడ్డాడు. మరలా ఆయనతో కూడా ఉండుటకు వారికి ఎంతో లోతైన ఆశ ఉండినది.

*ప్రభువులో దృఢముగా నిలిచుండుట ద్వారా.*థెస్సలొనీకయులను గూర్చి ఆయనకు సంబంధించినంత వరకు అత్యంత ప్రాముఖ్యమైనది వారు ఎదుర్కొంటున్న శ్రమల నడుమ కూడా వారు ప్రభువులో స్థిరంగా నిలిచియున్నారని తెలుసుకోవడమే అని పౌలు చెప్పాడు. ఇది ఆయనకు “బ్రదుకు”కు సమానంగా ఉన్నదని వారితో

చెప్పాడు.

ఒకరినొకరు ప్రోత్సహించుకొనుటకు, ప్రాముఖ్యంగా మనం దూరంగా ఉంటున్నప్పుడు, ఇక్కడ ఒక సులువైన సూత్రము ఉంది: ఒకరినొకరు జ్ఞాపకము చేసికొనుడి, కలిసియుండుటకు ఎదురు చూడుడి, మరియు ప్రభువునందు స్థిరులుగా నిలిచియుండుడి. EC

## ఇతరుల యొక్క బలము నందు ఆదరణ పొందుట (3:6-13)

థెస్సలొనీకయుల బలమైన విశ్వాసమునందు పౌలు ఆదరణను పొందాడు (7వ వచనము). గ్రీసు దేశములో ఆయన గడిపిన కొంత సమయము ఆయనకు కొంత వేదనను కలిగించినప్పటికీ (అపో. 17; 18), థెస్సలొనీకయుల యొక్క"విశ్వాసము" గూర్చియు, "ప్రేమ" గూర్చియు మరియు పౌలు పట్ల వారికున్న దయను గూర్చియు (6వ వచనము) తిమోతి పౌలునకు తెచ్చిన "శుభవార్త" ద్వారా పౌలు ప్రోత్సహించబడ్డాడు.

ప్రజలు ఆత్మీయమైన పురోగతిని సాధిస్తుండటాన్ని చూచుట ద్వారా పౌలుకు నిజమైన ఆనందం కలుగుతుంది. ఆయన నిజంగా తన మనస్సును "పైనున్న వాటిపైనే" ఉంచుకున్నాడనియు, "అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు" (కొలస్సి. 3:1) అని ఈ విషయం మనకు తెలుపుతుంది. ఆయన ఆదరించబడ్డాడు.

కాబట్టి, పౌలు థెస్సలొనీకయుల కొరకు ప్రార్థించాడు. వారిని గూర్చి దేవునికి కృతజ్ఞతలు చెల్లించాడు (9, 10వ వచనములు). "[వారి] విశ్వాసములో ఉన్న లోపమును తీర్చునట్లు" "[వారి] ముఖమును చూడాలని" ఆయన ప్రార్థించాడు (9, 10వ వచనములు). వారు "ఒకనియెడల ఒకడును మనుష్యులందరి యెడలను" ప్రేమలో అభివృద్ధి పొంది వర్ధిల్లాలని ఆయన ఇంకా ప్రార్థించాడు (12, 13వ వచనములు). ఆఖరుగా, దేవుడు తన రాకడలో "[వారి] హృదయములను స్థిరపరచాలని," తద్వారా క్రీస్తు వచ్చినప్పుడు వారు అనింద్యులుగా అగుపడతారని ఆయన ప్రార్థించాడు (12, 13వ వచనములు).

సహోదరుల ఆత్మీయ ఎదుగుదల పట్ల పౌలు ఏ విధంగా ఆదరించబడ్డాడో, అదే విధంగా ఒకరినొకరి ఆత్మీయ ఎదుగుదలను గూర్చిన శుభవార్తను మనము వినినప్పుడు మనము కూడా ఆదరించబడాలి. మన తోటి క్రైస్తవులను గూర్చి మనం నిజంగా పట్టించుకుంటున్నామా? వారికొరకు ప్రార్థిస్తున్నామా? వారిని ప్రోత్సహించుటకు, ప్రత్యేకంగా నూతనంగా మార్పు చెందినవారిని, మనం కష్టపడాలి. వారు ప్రేమయందు వర్ధిల్లి, క్రీస్తు రాకడలో అనింద్యులుగా అగుపడు నిమిత్తము వారు తమ విశ్వాసమందు కొనసాగులాగున మనం వారికొరకు ప్రార్థించాలి. EE

**ఒకరియందొకరు ఆనందించుట (3:9, 10)**

థెస్సలొనీకయలో ఉన్న తన సహోదరులను గూర్చి ఆలోచిస్తున్నప్పుడు పౌలు యొక్క హృదయము ఆనందముతో ఉప్పొంగుతుంది. తిమోతి మరియు సీల అనువారలను ప్రేమించిన రీతిగానే ఆయన వారిని ప్రియముగా ప్రేమించాడు. తన పిల్లల యొక్క విశ్వాస్యత పట్ల ఆనందించు ఒక తండ్రిలా ఆయన ఆనందిస్తున్నాడు.

థెస్సలొనీకయులను గూర్చి ఆయన ఎలా కృతజ్ఞతలు తెలిపాడు? పౌలు యొక్క క్రియలు మరియు విన్నపముల ద్వారా ఒకరినొకరు ఎలా అభినందించుకోవాలో అనే దాని విషయమై లేఖనానుసారమైన విధానమును చూడగలం.

*దేవుని ముందు ఆనందించడం.* తమ సహోదరులను గూర్చి కృతజ్ఞతలు చెల్లించుటకు క్రైస్తవులకు ఎంతటి సహజసిద్ధమైన విధానం ఉన్నది - అది దేవునికి స్తుతి చేయుట ద్వారా.

థెస్సలొనీకయుల విషయమై దేవునికి తన కృతజ్ఞతలు చెల్లించుటకు తనకు మాటలు చాలుటలేదు అని పౌలు తన అనిస్సహాయతను వ్యక్తపరచాడు. ఆయన, "కృతజ్ఞతాస్తుతులు ఏలాగు చెల్లింపగలము?" అని ఒక అలంకారిక ప్రశ్న అడిగాడు.

దేవుడు దయచేసిన ఆశీర్వాదములకు తిరిగి మనమిచ్చే స్పందనే ఈ కృతజ్ఞత స్తుతిగా ఆయన చూసాడు. "చెల్లింపగలము" అనేది ద్విపదముల సంధి నుండి వస్తుంది, దీని అర్థం పొందుకున్న ఆశీర్వాదములకు తిరిగి చెల్లించడం అని. ఈ మనుష్యులు ఆనందిస్తున్నారు, వారి హృదయములో సంతోషముతో పరుగెడుతున్నాయి, మరియు వారి సహోదరులను గూర్చిన కృతజ్ఞత చెల్లించుటకు వారు అసమర్థులుగా భావించారు.

వారిని బట్టి దేవునికి ఎలా కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలా అనే విషయమై ఆలోచిస్తూ పౌలు తన ఆనందానికి ముగింపులో ఉన్నాడు. వారిని గూర్చి దేవుని ముందు ఆయన కేవలం ఆనందించగలుగుతున్నాడు మరియు రెండు ప్రధానమైన ఆశీర్వాదములు వారికి దయచేయబడాలని ఆయనను వేడుకొనుచున్నాడు.

*వారు ఐక్యతతో ఉండాలని.* క్రైస్తవులు ఎల్లప్పుడూ ఈ ప్రార్థనను చేస్తూనే ఉంటారు, ఎందుకంటే క్రైస్తవులు కలిసి ఉండుటకు ఎదురుచూస్తారు. క్రైస్తువులు అందరు ఒక పెద్ద కుటుంబమునకు చెందినవారు. మనలను కలిసి పట్టుకునే ఆ బంధము ఈ భూమిపైన ఉన్న అన్ని బంధముల కంటే బలమైనది. యేసు రక్తము ద్వారా ఐక్యపరచబడిన ప్రజలందరూ సహజంగానే ఐక్యంగా ఉండుటకు ఆశిస్తారు.

పౌలు చేసిన ఈ ప్రార్థనలోని ఈ భాగము నుండి రెండు సత్యాలు వస్తున్నాయి. మొదటిది, వారితో కూడా ఉండుటకు పౌలు ఎంతగా తాపత్రయ పడుతున్నాడో మనం చూడగలం. ఆయన ఎడతెగక ప్రార్థన చేస్తున్నాడని చెప్తున్నాడు. ఆయన ఉపయోగించిన పదము ὑπερεκπερισσοῦ (*huperekperissou*), క్రొత్తనిబంధనలో కేవలం మూడు సార్లు మాత్రమే ప్రయోగించబడిన పదము మరియు ఇది పౌలుచే మాత్రమే ఉపయోగించబడింది. ఇక్కడ 10వ వచనములో ఇది కనబడుతుంది, ఇక్కడ

ఈ పదము “అత్యధికముగా” అని అనువదించబడింది; 5:13లో ఈ పదము“మిక్కిలి ఘనముగా” అని అనువదించబడింది; మరియు ఎఫెసీయులకు 3:20లో ఈ పదము “అత్యధికముగా” అని అనువదించబడింది. ఈ విధంగా, తన భావములో ఆయన ప్రార్థించిన ప్రార్థనలోని తీవ్రతను మనం చూడగలం. వారిని చూడాలని ఆయన *నిజంగా* ఆశించాడు. రెండవది, తన ఆశ యొక్క కొనసాగింపు ధోరణిని చూడగలం. ఆయన రాత్రింబగళ్లు ప్రార్థిస్తున్నాడని చెప్తున్నాడు. తన హృదయములో వారితో కూడా ఉండాలని సుదీర్ఘమైన కోరిక ఉంది. శారీరకంగా వారిని విడనాడాడు, కాని తన హృదయములో మాత్రం ఎల్లప్పుడూ వారిని మోస్తూనే ఉన్నాడు.

*ఒకరు విశ్వాసములో ఎదుగుటకు మరొకరు తమ విశ్వాసము ద్వారా సహకరించాలని.* అపొస్తలుల హస్తనిక్షేపణము ద్వారా థెస్సలొనీకయులపై ఆశ్చర్యకరమైన ఆత్మ వరములను కుమ్మరించాలని పౌలు తన మనస్సులో అనుకున్నప్పటికీ, మన ఆత్మీయ ఎదుగుదలలో ఒకరికొకరు ఇచ్చుకొనుటకు పరస్పర ప్రోత్సాహాన్ని ఏవిధంగా అందించాలో పౌలు యొక్క ఈ అభిలాష మనకు ఉదాహరిస్తుంది. క్రీస్తు శరీరంలో ఉన్న ప్రతి సభ్యుడు క్రీస్తులో వ్యక్తిగతంగా ఎదగాలని మనం ఖచ్చితంగా కోరుకుంటాం.

పౌలు ప్రేమించిన విధంగా మనం క్రైస్తవులను ప్రేమించినప్పుడు, ఆ ప్రేమను ప్రార్థనలో మూడు విధములుగా మనం వ్యక్తపరచవచ్చు: మన సహోదరీసహుదరులను గూర్చి దేవునికి కృతజ్ఞతలు చెల్లించుట ద్వారాను, మనము వారితో ఐక్యంగా జీవించులాగున ప్రార్థించుట ద్వారాను, మరియు వారి ఆత్మీయ ఎదుగుదలకు మనం సహకారం అందించునట్లు ప్రార్థించుట ద్వారాను. సహోదరుల నిమిత్తము మన ఆశయం ఇదేనా? EC

## దేవునిలో అభివృద్ధి పొందుట (3:9-13)

యౌవన థెస్సలొనీకయ క్రైస్తవుల యొక్క విశ్వాసము మరియు ప్రేమలను గూర్చిన శుభవార్తను స్వీకరించడం అనేది ఏథెన్సులో ఉన్న పౌలుకు చాలా ఉత్తేజకరమైన విషయం. శ్రమలను అనుభవిస్తున్న ఆ నూతన క్రైస్తవుల సంక్షేమమును గూర్చి ఆయన తీవ్రమైన శ్రద్ధ కలిగియున్నాడు. థెస్సలొనీకయలోని యౌవన క్రైస్తవులతో కొంత సమయమును గడిపిన తరువాత తిమోతి తెచ్చిన ప్రోత్సాహకరమైన వార్త పౌలులోని తీవ్రమైన ఆందోళనలను నిమ్మళపరచింది.

పౌలు యొక్క స్పందన ఏమిటి? ఆయన కృతజ్ఞుడుగా ఉన్నాడు, మరియు తన కృతజ్ఞతను వ్యక్తపరచి వారి భవిష్యత్తుకు తన దృష్టిని త్రిప్పాలని అనుకున్నాడు. జీవితకాలమంతయు ఉండులాగున ఈ భవిష్యత్తు పరిపక్వత వైపు దేవునిచే నడిపించబడాలని ఆయన ఆశించాడు. ఈ ఆశయాలను గూర్చి ఆయన తీవ్రంగా ఆలోచించుట మాత్రమే కాదు, వాటిని గూర్చి దేవునికి ప్రార్థన కూడా ఆయన చేసాడు. థెస్సలొనీకయులు ప్రోత్సాహించబడులాగున తన ప్రార్థనలను గూర్చి వారు

తెలుసుకోవాలని ఆయన అనుకున్నాడు.

మొదటి శతాబ్దపు క్రైస్తవుల యొక్క ఈ మాదిరిని మనం చదివి అధ్యయనం చేస్తుండగా, పౌలునకు ఉన్న శ్రద్ధను నేటి మన తోటి క్రైస్తవుల విషయమై మనకున్న ఆలోచనలతో పోల్చుకోవచ్చు. ఇతరులు ఎదుగునట్లు సహాయపడునటువంటి క్రైస్తవ్యమును మనము ఎలా అనుసరించగలము?

*కృతజ్ఞతతో ప్రార్థించండి* (3:9, 10). కొనసాగుతున్న థెస్సలొనీకయుల విశ్వాసము మరియు ప్రేమలను గూర్చిన శుభవార్త ఆయన దేవునికి కృతజ్ఞత చెల్లిస్తుండగా ఆయనను నిశ్చేష్టుడిని చేసింది. బాల్యంలో ఉన్న ఆ క్రైస్తవులు సజీవంగా ఉండి ఎదుగుతున్నారని తెలుసుకొని పౌలు సంతోషముతో పరవశుడయ్యాడు: “మన దేవునియెదుట మిమ్మును బట్టి మేము పొందుచున్న యావత్తు ఆనందము నిమిత్తము దేవునికి తగినట్టుగా కృతజ్ఞతాస్తుతులు ఏలాగు చెల్లింపగలము?” అని అంటున్నాడు.

అధికమైన ప్రజలు నిజమైన దేవుని అనుసరించని ఈ పట్టణములో ఉన్న నూతన క్రైస్తవుల ఒక చిన్న గుంపు యొక్క సంక్షేమము నిమిత్తము పౌలు అధికంగా ఆందోళన చెందాడు. అదనంగా, పట్టణములో అంగీకరించబడిన మతమును విడిచిన వారు వారి కుటుంబముల ద్వారా మరియు సమాజములోని ఇతర సభ్యుల ద్వారా వెలివేయబడి, వారిఐచ్ఛిక మత ఎంపిక వారి స్నేహములను, ఉద్యోగములను, పౌరులుగా వారికి రావలసిన లబ్ధిని పోగొట్టుకొనునట్లు చేసింది. అయినను వారు నమ్మకముగా ఉండుటను చూచినప్పుడు పౌలుకు గొప్ప ఉపశమనంగా ఉంది. దేవునిపట్ల వారికున్న సమర్పణ, వారి విశ్వాసము, మరియు ప్రేమించే సహోదరుల యొక్క ప్రోత్సాహం ఇవన్నియు ఈ క్రైస్తవులను దృఢముగా ఉండునట్లు చేసినవి.

మన జీవితములలో మరియు ఇతరుల జీవితములలో ఎన్ని ఆశీర్వాదముల కొరకు మనము కృతజ్ఞులముగా ఉండాలని మనం ఒకసారి ఆలోచించినప్పుడు కొన్నిసార్లు మనము మాటలాడు మాటలు సరిపోనివిగా ఉంటాయి, కాని ఏది ఏమైనను మనం ప్రార్థించాలి: “యెడతెగక ప్రార్థన చేయుడి; ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము” (5:16-18). మన జీవితములలో నుండి కృతజ్ఞతతో కూడిన ప్రార్థనలో ఎల్లప్పుడూ ప్రవహించాలని దేవుడు కోరుతున్నాడు!

*భవిష్యత్తు అభివృద్ధిని గూర్చి ప్రణాళిక చేయండి* (3:9, 10). థెస్సలొనీకయుల యొక్క గత విశ్వాస్యతను బట్టి మరియు ప్రస్తుత సంక్షేమమును బట్టి ప్రార్థించుటకు పౌలు ఆశతో ఉన్నాడు, కాని వారి యొక్క భవిష్యత్తు అభివృద్ధిని గూర్చి కూడా ఆయన కొంత లోతైన ఆసక్తి కలిగి ఉన్నాడు. దీని వలన, థెస్సలొనీకయలో ఉన్న సహోదరులతో తిరిగి కలుసుకొనుటకు మరియు వారి విశ్వాసములో ఉన్నలోపమును“తీర్చునట్లు” ఒక అవకాశము కొరకు అనునిత్యము ప్రార్థించాడు.

మన నుండి మరియు మన సహోదరుల నుండి కూడా ఆత్మీయ ఎదుగుదలను

మనం ఎదురుచూడాలి. ప్రస్తుత లక్షణములను మరియు సామర్థ్యములను మనం మూల్యాంకనం చేసినప్పుడు, వృద్ధిని పెంపొందించుటకు దేవుని వాక్యమును ఎలా అన్వయించగలమో మనం నిర్ణయించవచ్చు. ఈ పత్రిక వ్రాయబడిన సమయములో, వ్యక్తిగత దర్శనం అనేది అసాధ్యం; అటువంటి ఒక దర్శనము సాధ్యపడేవరకు థెస్సలొనీకయలోని క్రైస్తవులకు సహాయము చేయుటకు ఈ పత్రిక ఒకవిధమైన ప్రయత్నం. ఈ పత్రిక మిగతా భాగమును మరియు థెస్సలొనీకయులకు వ్రాసిన రెండవ పత్రికను చూస్తే ఈ క్రైస్తవులలో ఏది లోపముగా ఉన్నదో మనకు ఒక లోతైన మెలకువ కలుగుతుంది.

*దేవుని చిత్తము మీ జీవితములను ఏలనివ్వండి* (3:11). ఈ సహోదరులతో పౌలు ఎంతగా ఉండాలని కోరాడో, ఆయన అక్కడకు ఎలా చేరుకోగలడో దేవుడే నిర్ణయించులాగున అనుమతించాడు: "మన తండ్రియైన దేవుడును మన ప్రభువైన యేసును మమ్మును నిరాటంకముగా మీయొద్దకు తీసికొని వచ్చును". దేవునికి వేరొక చోట సేవ చేసే పని థెస్సలొనీకకు వెళ్లుటకు ఆయనను ఆటంకపరచియుంటుంది, కాని దైవచిత్తానుసారముగా నడుచుకొనుటకు ఆయన సిద్ధముగా ఉన్నాడు.

ఇదే విధంగా, దైవ చిత్తమును దృష్టిలో ఉంచుకొని మన ప్రణాళికలు రూపించబడాలి, కేవలం మన సొంత ఆలోచలనను దృష్టిలో ఉంచుకొని కాదు. యాకోబు 4:15 ప్రకారం, "ప్రభువు చిత్తమైతే మనము బ్రదికియుండి ఇదిఅది చేతమని" చెప్పుకొనవలెను. ప్రతి విషయములో దేవుని చిత్తము నెరవేరాలని మనము ఆలోచించాలి, ప్రార్థించాలి, మాట్లాడాలి, మరియు క్రియలు చేయాలి.

*ప్రేమ, ప్రేమ, ప్రేమ* (3:12, 13). వారిలో ప్రేమ ఉన్నదని ఈ క్రైస్తవులు చెప్పబడ్డారు. వారు ప్రేమతో నిండుకొనవలెనని పౌలు ప్రార్థించాడు మరియు వారు ప్రేమతో పొంగి పొర్లాలని వారిపట్ల ఆయన ఆశపడుతున్నట్లుగా వారికి చెప్పాడు! వారి ప్రేమను గూర్చిన శుభవార్త తనకు ఆనందమును ఆదరణను తెచ్చినదని ఆయన అన్నాడు (3:6-10). ఒకరినొకరు ప్రేమించుట ద్వారా వారు చాలా మంచి పని చేస్తున్నారని ఆయన అన్నాడు (4:9-12). ఇంకను, ఈ నూతన క్రైస్తవులు ప్రేమలో వృద్ధిపొంది నిలిచియుండాలని ఆయన ప్రార్థించాడు (3:12, 13). క్రైస్తవ జీవితమునకు ప్రేమ అనునది అత్యంత ప్రధానమైనది అనే అర్థాన్ని ఇది ఇవ్వాలి! ప్రేమకు ప్రత్యామ్నాయం ఏదియు లేదు!

క్రొత్తనిబంధన దేవుని ప్రేమను ఉద్ఘాటిస్తుంది, మరియు దేవుని ప్రజలు దేవుని ప్రేమను ప్రతిబింబించాలని అది బోధిస్తుంది. యోహాను వ్రాస్తూ, "దేవుడు ప్రేమాస్వరూపియై యున్నాడు; ప్రేమయందు నిలిచియుండువాడు దేవునియందు నిలిచియున్నాడు; దేవుడు వానియందు నిలిచియున్నాడు" అని అంటున్నాడు (1 యోహాను 4:16). క్రీస్తును పోలిన ప్రేమ తన అనుచరులకు ఒక గురుతుగా ఉంటుందని యేసు చాలా స్పష్టముగా చెప్పాడు: "మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని

మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను. మీరు ఒకని యెడల ఒకడు ప్రేమగలవారైనయెడల దీనిని బట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను" (యోహాను 13:34, 35).

దేవుని యొక్క మరియు క్రీస్తు యొక్క ప్రేమ మరియు దేవుని ప్రజల జీవితములలో ఈ ప్రేమను ప్రతిబింబింప చేయడం అనేవి మనం అధ్యయనం చేసి అన్వయించవలసిన కొన్ని భావనలు! ఈ భావనలు నూతన మరియు కాబోయే క్రైస్తవులకు క్రైస్తవ గుణములలో భాగములుగా బోధించబడాలి.

*హృదయములో పరిశుద్ధత కలిగియుండండి* (3:12, 13). పొంగుతున్న ప్రేమను గూర్చి మాట్లాడిన మునుపటి వచనముతో 13వ వచనము సన్నిహితముగా జతచేయబడి ఉంది. ప్రేమ మన హృదయములలో నిండుకొన్నట్లయితే, స్వయానా దేవుని ఆలోచనలనే మనం వెల్లడిచేస్తాము. దేవుడు"హృదయములను పరీక్షించగలడని" (2:4) ఇప్పటికే ఈ క్రైస్తవులు జ్ఞాపకము చేయబడ్డారు.మనము తరచూ కొన్ని క్షమింపబడగలిగిన తప్పిదములను చేస్తుంటాము, కాని మన హృదయములు ప్రేమతో నిండుకొనినవైయుండాలని దేవుడు ఆశిస్తున్నాడు. "మన ప్రభువైన యేసు [తన] పరిశుద్ధులందరితో వచ్చినప్పుడు, మన తండ్రియైన దేవుని యెదుట మీ హృదయములను పరిశుద్ధత విషయమై అనింద్యమైనవిగా ఆయన స్థిరపరచు"నట్లు చేయాలని దేవుడు ఆశిస్తున్నాడు.

యేసు యొక్క రాకడ కొరకు థెస్సలొనీకయులు ఎలా సిద్ధపడుతున్నారు? అది చాల ప్రాముఖ్యమైన ప్రశ్న! యేసు రాకడకు సిద్ధపడుట అనునది క్రైస్తవునిగా అగుటలో ఒక భాగము (1:9, 10). సంతోషముగా ఎదురుచూస్తున్న క్రైస్తవ పునఃకలయికలో కూడా ఇది ఒక భాగమే (2:19, 20).

మన సొంత నీతిని బట్టి మనము పరిశుద్ధపరచబడలేదని మనము అర్థము చేసుకోవాలి, ఏలయనగా "అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" (రోమా. 3:23). దేవుడు చెడుతనముతో జీవించలేడని కూడా మనందరికీ తెలుసు: "నీవు దుష్టత్వమును చూచి ఆనందించు దేవుడవు కావు; చెడుతనమునకు నీయొద్ద చోటులేదు" (కీర్తనలు 5:4).

దేవుని పరిశుద్ధతలో మనము పాలుపొందునట్లు మనకు సాధ్యపడాలంటే యేసు ద్వారా దేవుడు ఇచ్చిన బలిమీదనే మనం ఖచ్చితంగా ఆధారపడాలి. "ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను" (2 కొరింథీ. 5:21). యేసు ద్వారా క్రీస్తు తిరిగివచ్చునప్పుడు మాత్రమే మన హృదయములు దేవుని పరిశుద్ధతలో పాలుపొందగలవు. ఈథెస్సలొనీకయులవలె, మన హృదయములను స్థిరపరచునట్లు మనము దేవునిపై ఆధారపడి ఉండాలి.

*ముగింపు.* క్రైస్తవ స్నేహితులు మునుపటి ఆశీర్వాదములను బట్టి తమ కృతజ్ఞతలను, పునఃకలయిక పట్ల వారికున్న ఆశను, మరియు వారు వేరుపరచబడిన

వారితో ఆశీర్వదించబడిన ఒక భవితవ్యమును పొందుటకు వారికున్న ఆశను వ్యక్తపరుస్తున్న ఈ రచనా భాగము కంటే ఇంకా ఎక్కువగా కదిలించే రచనను మనము అతి కష్టముగా ఊహించగలము! ఈ ఆలోచనలను మనం అందుకొని సహోదరులకు వీటిని అన్వయింపజేయడం ప్రారంభిస్తే, అప్పుడు ఇది వారికిని మనకును గొప్ప లాభములను చేకూరుస్తుంది.

3:9-13 వచనములు మనము చదువుతుండగా, ఈ ఆలోచనలను అనుదినము మన ప్రార్థనలలో అన్వయించుదముగాక మరియు సహోదరుల కొరకు మనము ఎలా ప్రార్థిస్తున్నామో వారికి మనము చెప్పుదుము గాక. ఇది గొప్ప మార్పును తెస్తుంది! ఇది హృదయములను కదుల్చుతుంది, ప్రవర్తనలను మారుస్తుంది, మంచి క్రియలను ఉత్పన్నం చేస్తుంది, మరియు సహోదరులు ఎదుగునట్లును మరియు నమ్మకముగ నిలుచునట్లును ఇది సహాయపడుతుంది. TP

## ఒకరినొకరు హెచ్చరించుకొనుట (3:11-13)

థెస్సలొనీకకు తిరిగివెళ్లి ఈ యౌవన సంఘముతో మరల కొంత కాలము ఉండులాగున ఏర్పాటు చేయాలని పౌలు తండ్రియైన దేవునికి ప్రభువైన యేసుకు విన్నపము చేసాడు. ఆ తరువాత, వారిని గూర్చి తనకున్న ఆశను ఇంకా వివరణాత్మకముగా వివరించాడు. వివరణలతో కూడిన తన ఆశలో, ఒకరిపట్ల ఒకరు ఎటువంటి అభిలాషను కలిగి ఉండాలో మనం చూడగలం.

*వారు ప్రేమలో వృద్ధిపొంది వర్ధిల్లాలి.* వారు తన పట్ల చూపుతున్న ప్రేమలోనే కాక, ఇతరుల పట్ల చూపే ప్రేమ విషయములో కూడా వర్ధిల్లాలని పౌలు ఆశించాడు. క్రైస్తవుడు అనేవాడు అందరిపట్ల చూపే ప్రేమకు నిదర్శనంగా ఉండాలి, మరియు ఈ విషయంలో వృద్ధి పొందడం అనేది ఇతర ప్రాముఖ్యమైన విషయాలలో కూడా ఎదుగుతున్నామనడానికి ఆధారంగా ఉంది.

*వారు పరిశుద్ధత యందు స్థిరులుగా ఉండాలి.* ప్రేమలో వృద్ధి చెందడం అనేది యేసు రాకడలో దేవుని యెదుట మన హృదయములు పరిశుద్ధముగా ఉండునట్లు స్థిరపరుస్తాయి. ప్రభువు యొక్క సేవార్థమై మన హృదయములు ప్రత్యేకపరచబడాలని ఆయన ఆశిస్తున్నాడు.

*ప్రభువు వచ్చునప్పుడు వారు అనింద్యులుగా ఉండాలి.* యేసు యొక్క రాకడ కొరకు మనము ఎలా సిద్ధపడగలము? దేవుని యెదుట మన పరిశుద్ధత విషయములో మనము సమర్పణ కలిగియున్నామని ఋజువుపరచునంతగా సమస్త ప్రజలను ప్రేమించుట ద్వారా మనం సిద్ధపడగలము అని పౌలు సూచిస్తున్నాడు. మనము నిర్దోషులముగా ఉండలేము, కాని మనము అనింద్యులముగా ఉండగలము. ఒకరి హృదయము శుద్ధమైన ఆలోచనలతో నిండియున్నట్లయితే అట్టివాడు అనింద్యుడుగా ఉంటాడు.

ఎట్టి అభిలాషను చేస్తున్నాడు పౌలు! అది అర్థవంతమైన మరియు

సమతుల్యమైన అభిలాష. ఇతరులను సరియైన రీతిలో ప్రేమించుట మరియు పరిశుద్ధతలో దేవుని ఆరాధించుట అనే విషయములకు ఈ అభిలాష ఒకరిని పిలుస్తుంది. EC

## **“మీ విశ్వాసము” (3:1-10)**

“వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును” అని రోమీయులకు 10:17 చెప్తుంది. పౌలు 1 కొరింథీయులకు 15:3, 4లో వ్రాసినట్లుగా “. . . లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను, లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను” అను మాటను థెస్సలొనీకయులు విన్నారు. ఈ థెస్సలొనీకయులు వాక్యము ద్వారా క్రీస్తునందు విశ్వాసములోనికి నడిపింపబడ్డారు. ఈ వాక్యభాగము, 3:1-10, వారి విశ్వాసము యొక్క లక్షణములను ఎత్తి చూపుతుంది.

*వ్యక్తిగతమైన విశ్వాసము* (3:1-4). మొదటిగా, వారికి వ్యక్తిగతమైన విశ్వాసము ఉంది. ఈ భాగములో పౌలు “మీ విశ్వాసము” అనే పదసమూహమును ఐదుసార్లు ప్రయోగిస్తున్నాడు. మన విశ్వాసము సరిగా పునాది వేయబడాలంటే, అది వ్యక్తిపై కేంద్రీకృతమై ఉండాలి. అయితే“ఈ” విశ్వాసము అనునది క్రీస్తు యొక్క ఆఖరు చిత్తము మరియు నిబంధనలో బయలుపరచబడిన సత్యపరిమాణములో కొంత భాగమును కలిగి ఉంటుంది. దానిలోనిది అంతయు ప్రధానము మరియు ప్రాముఖ్యము, కాని దాని అంతటికి మధ్యలో ఒక వ్యక్తి ఉన్నాడు, ఆయనే యేసు క్రీస్తు. 2 తిమోతి 1:12లో పౌలు వ్రాస్తూ, “. . . నేను నమ్మినవానిని ఎరుగుదును గనుక సిగ్గుపడను; నేను ఆయనకు అప్పగించిన దానిని రాబోవుచున్న ఆ దినమువరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్ముకొనుచున్నాను” అని అంటున్నాడు.

థెస్సలొనీకయులకు వ్రాసిన ఈ పత్రికలలో యౌవన క్రైస్తవులకు పంపిన పత్రికల యొక్క నవీనత్వమును మరియు శక్తిని మనం చూడగలం. ఒక క్రియకు పురికొల్పునటువంటి ఒక బోధను, రాజ్యమును స్థాపింపజేయు బోధను, మరియు విశ్వాసమును ఉత్పన్నం చేయునటువంటి బోధను ఈ పత్రికలు మనకు జ్ఞాపకము చేస్తున్నాయి.

బాప్తిస్మము యొక్క ఉద్దేశము మరియు దానిలో చేసే కార్యము ప్రాముఖ్యమైనవేనా? అవును అవి ఖచ్చితంగా ప్రాముఖ్యమైనవే. మనము ఆయన మరణములో బాప్తిస్మము చేయబడ్డాము అని వాక్యము చెప్తుంది (రోమా. 6:3). మనము ఆరాధించే రీతి ప్రాముఖ్యమేనా? ప్రాముఖ్యమే. ఆత్మతోనూ సత్యముతోనూ ఆరాధించే నిజమైన ఆరాధికులను దేవుడు వెదకుచున్నాడు (యోహాను 4:24). అయినప్పటికీ, ఇవన్నియు క్రీస్తును కేంద్రీకృతము చేయాలి. వాక్యము యొక్క బోధకు ప్రాముఖ్యమైనది ఎందుకంటే యేసు యొక్క ప్రభుత్వమును బట్టి మరియు ఇదే ఆయన ఆఖరు చిత్తము మరియు నిబంధన కాబట్టి.

నా విశ్వాసమును అభివృద్ధి పరచుకొనుటకు నేనేమి చేయాలి? రోమా. 10:17 చెప్తుంది, "వినుట వలన విశ్వాసము కలుగుతుంది . . . దేవుని మాటవలన కలుగుతుంది" అని. మన విశ్వాసము కేవలం అలా మాత్రమే రాదు, ఆ విధంగా అది బలపడుతుంది కూడా. ఒకవేళ మీ విశ్వాసము నిర్వీర్యము కావాలని మీరు అనుకుంటే, అప్పుడు జీవవాక్యముతో అనుబంధమును - ఒక సజీవమైన, ప్రధానమైన అనుబంధమును - లేకుండా కొంత కాలం ఉంటే సరిపోతుంది. విశ్వాసము వృద్ధి పొంది బలపడాలనుకుంటే, అప్పుడు దినము వెంబడి దినము విశ్వాస మూలము వద్దకు వెళ్లుటకు కొంత సమయమును తీసుకోవాలి. యోహాను సువార్తను చాలా శ్రద్ధగ మరియు ప్రార్థనాపూర్వకంగా చదవడం నేను ప్రతిపాదిస్తాను. ఆయన ఎందుకు వ్రాస్తున్నాడో యోహాను తగు స్పష్టంగా చెప్తున్నాడు: "మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యులయెదుట చేసెను; అవి యీ గ్రంథమందు వ్రాయబడియుండలేదు గాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను" (యోహాను 20:30, 31). ఆయన చేసిన ప్రతి సూచక క్రియ మనకు ఇక్కడ పొందుపరచబడలేదు. యోహాను చాలా ఎన్నుకొని వ్రాసాడు. పరిశుద్ధాత్మ ప్రేరేపితుడై యోహాను విశ్వాసమునుకట్టు సూచక క్రియలను ఎంచుకున్నాడు. మనలను నమ్మకములోనికి నడిపించుటకు మాత్రమే ఆయన ఆలోచన చేసాడు.

*నిరూపితమైన విశ్వాసము* (3:2-10). రెండవదిగా, మన విశ్వాసము పరీక్షించబడాలని పౌలు అంటున్నాడు. ఈ వాక్య వెలుగులో విశ్వాసము అనునది పరీక్షించబడవలసినది, పరిశోధించబడవలసినది, స్థిరపరచబడవలసినదిగా ఉంది. యాకోబు 1లో ASV అనువాదము "మీ విశ్వాసము పరీక్షించబడుట" అని ఉండగా KJV అనువాదంలో మాత్రం "మీ విశ్వాస పరీక్ష ఓర్పును కలిగిస్తుంది" అని ఉంది.

1 థెస్సలొనీకయులకు 3లో పౌలు అంటున్నాడు,

> యీ శ్రమల వలన ఎవడును కదిలింపబడకుండునట్లు మిమ్మును స్థిరపరచుటకును . . . అట్టి శ్రమలను అనుభవించుటకు మనము నియమింపబడిన వారమని మీరెరుగుదురు. మేము మీయొద్ద ఉన్నప్పుడు మనము శ్రమను అనుభవింపవలసియున్నదని మీతో ముందుగా చెప్పితిమి గదా? అలాగే జరిగినది (3, 4 వచనములు).

శోధకుడు వారిని శోధించుటను గూర్చి తరువాతి వచనము వివరిస్తుంది. కాబట్టి, విశ్వాసము అనునది శ్రమపడుట మరియు బాధ అనుభవించుట వలన పరీక్షించబడి, శోధకుని చేత పరిశీలించబడి శోధించబడుతుంది. ఈశోధన, విపత్తు సమయము అయినప్పటికీ, ఒకవేళ జయిస్తే గనుక మరియెక్కువ విశ్వాసమును కలిగించే అవకాశం కావచ్చు.

మనము శ్రమలను అనుభవించుటకు "నియమింపబడిన"వారము అని 3వ వచనము చెప్తుంది. శ్రమలు వచ్చినప్పుడు, మన ప్రపంచం విరగదీసుకొని

పడిపోతున్నప్పుడు, బాధలు అనే మూసలో మరియు శ్రమలు అనే కొలిమిలో మనం ఉన్నప్పుడు, విశ్వాసమును వదిలివేసుకొనే పొరపాటును మనము చేయకూడదు. అప్పుడే మనకు విశ్వాసము చాలా అవసరము, బహుశ మునుపటి కంటే మరెక్కువ అవసరము ఆ సమయములోనే.

కాబట్టి, విశ్వాసము అనునది శోదించబడాలి లేదా పరీక్షచేయబడాలి. "మునిగిపోనీ విశ్వాసము నాకుంటే" అంటూ మనం పాటలు పాడుతాం. బాగా కాంతివంతముగా ఉన్న దినములలో మన విశ్వాసమును దిట్టపరచుకొందము బలపరచుకొందము, ఎందుకంటే శోధన కాలములు వస్తాయి. అవి వచ్చినప్పుడు, "ఆయన ఇకను ఎన్నటికిని నన్ను ప్రేమించుట లేదు అని వీటి అర్థము" అని చెప్పి మనం స్పందించకూడదు.

*ప్రకటించబడిన విశ్వాసము* (3:6). విశ్వాసము అనునది ప్రకటించబడాలి కూడా. వ్యక్తిగతమైన, నిరూపితమైన విశ్వాసము అనునది ప్రకటించబడాలి కూడా. నిజానికి, 1 థెస్సలొనీకయులకు 3లో ఉన్న ఈ పది వచనములు ఈ సత్యమును గూర్చి చాలా తక్కువనే చెప్తున్నాయి, కాని మునుపు పౌలు చెప్పాడు, "ప్రభువు యొక్క వాక్యము మీ యొద్ద నుండి వ్యాపించెను" అని (1:8). ఒక బూర పేలునట్లుగా లేదా లోయ అంతటిలో మారుమ్రోగుతున్న ఒక ఉరుము అనే ఒక భావమును పౌలు ఇక్కడ ప్రయోగిస్తున్నాడు. వాక్యము"ప్రతిధ్వనించెను" అని అంటున్నాడు. ఈ వాక్యము నుండి మరియు క్రొత్తనిబంధనలో ఉన్న ఇతర వాక్యములలో నుండి, నిజమైన విశ్వాసము అనునది ప్రకటించబడాలి అని మనకు ఒక నిశ్చయత కలుగుతుంది.

కలలకు ఒక స్థానం ఉంటుంది, కాని ఆ కలలతో పాటు వివేకమునకు కూడా కొంత స్థానం ఉండాలి. దర్శనము ఒక స్థానం ఉంటుంది, కాని ఆ దర్శనముతో కొంత ధైర్యము కూడా ఉండాలి. కలలతో పాటు క్రియలు కూడా ఉండాలి. వాస్తవికమైన విశ్వాసము మరియు సజీవమైన విశ్వాసము పంచుకొనబడాలి. 2 కొరింథీయులకు 4:13 లో పౌలు వ్రాస్తూ, "విశ్వసించితిని గనుక మాటలాడితిని అని వ్రాయబడిన ప్రకారము . . . మేమును విశ్వసించుచున్నాము గనుక మాటలాడుచున్నాము" అని అంటున్నాడు.

హెబ్రీయులకు 12:1లో "చిక్కులబెట్టు" పాపము బహుశా అవిశ్వాసమే అయి ఉండవచ్చు. ఇది విశ్వాసమును గూర్చిన గొప్ప అధ్యాయము తరువాత వస్తుంది. "మనము కూడా ప్రతిభారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్త, దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము" అనే హెచ్చరికను మనం వింటున్నాము. సందేహమును మరియు అనిశ్చితమును మనము విడిచిపెడదాం. వ్యక్తిగత సువార్తీకరణను ఆటంకపరచే రహస్యమైన సంశయవాదమును, అనుమానములను నమ్మి నమ్మకములను అనుమానించే ప్రజలను ఇకను మనము విడిచి పెడదాం. ఎంతో సుళువుగా మనలకు చిక్కులను బెడుతున్న ప్రతి భారమును ప్రక్కన పెడదాం. మనముందు ఉంచబడిన పందెపురంగములో ఓపికతో పరుగెత్తుదాం,

మరియు పౌలుతో మనము కూడా చెబుదాం, “విశ్వసించితిని గనుక మాటలాడితిని.”

*ముగింపు.* మన విశ్వాసము వ్యక్తిగతంగా ఉండాలి. అది నిరూపించబడుతుంది. అది ప్రకటించబడాలి. నీ విశ్వాస విషయం ఏంటి? అది బలముగా, దృఢముగా, క్రియాశీలంగా, మరియు దేవుని వాక్యము యొక్క వాస్తవ్యములపై లోతుగా నాటబడినదిగా, మన అందరి మీదకు వచ్చే ఆ ప్రళయములను ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉన్నదా? మరింత వ్యక్తిగతంగా నాటబడవలసిన అవసరత కలిగిన విశ్వాసముగా నీ విశ్వాసము ఉందా? విధేయతలో ఇంకను వ్యక్తపరచని విశ్వాసముగా నీ విశ్వాసము ఉందా? AM

---

సూచనలు

[1]R. C. H. Lenski, *The Interpretation of St. Paul's Epistles to the Colossians, to the Thessalonians, to Timothy, to Titus and to Philemon* (Columbus, Ohio: Lutheran Book Concern, 1937; పునఃముద్రణ, Minneapolis, Minn.: Augsburg Publishing House, 1961), 281. [2]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 520-21. [3]Bruce M. Metzger, *A Textual Commentary on the Greek New Testament: A Companion Volume to the United Bible Societies' Greek New Testament Third Edition* (New York: United Bible Societies, 1971), 631. [4]David J. Williams, *1 and 2 Thessalonians*, New International Biblical Commentary: New Testament Series, vol. 12 (Peabody, Mass.: Hendrickson Publishers, 1992), 58. [5]Bauer, 402. [6]Leon Morris, *The First and Second Epistles to the Thessalonians*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 101. [7]Georg Braumann, “Exhort,” in *The New International Dictionary of New Testament Theology*, ed. Colin Brown (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1975), 1:570. [8]Morris, 106-7. [9]Williams, 63. [10]Ibid., 64.

[11]A. T. Robertson, *The Epistles of Paul*, vol. 4, *Word Pictures in the New Testament* (Nashville: Broadman Press, 1931), 26-27. [12]Ibid., 27. [13]Williams, 66. [14]Morris, 96-97. [15]Ibid., 115. [16]J. W. McGarvey and Philip Y. Pendleton, *Thessalonians, Corinthians, Galatians and Romans*, The Standard Bible Commentary (Cincinnati, Ohio: Standard Publishing Foundation, 1916), 14. [17]I. Howard Marshall, *1 and 2 Thessalonians*, The New Century Bible Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1983), 102. [18]Hal Lindsey, *The Late Great Planet Earth* (Grand Rapids, Mich.: Zondervan, 1970), 125-31, 159-65. [19]Williams, 68. రాకడను గూర్చి మనుగడలో అనేకమైన వాదముల కొరకు (శ్రమల కాలమునకు ముందు వస్తుందా, లేకా మధ్యలో వస్తుందా, లేక తరువాత వస్తుందా అనే విషయాలపై) చూడండి, R. Reiter, P. Feinberg, G. Archer, and D. Moo, *The Rapture* (Grand Rapids, Mich.: Academic, 1984). [20]The United Bible Societies యొక్క ప్రతి “ఆమెన్” అను మాటను 13వ వచనము చివరిలో C గురుతు ఇచ్చి బ్రాకెట్లలో పెడుతుంది.

Sinaiticus, Alexandrinus, and Beza అను అనువాదములు కూడా ఈ పదమును ఉంచుతున్నాయి. Hugo McCord దీనిని అంగీకరిస్తున్నాడు (*McCord's New Translation of the Everlasting Gospel*). చూడండి *The Greek New Testament*, 4th rev. ed., ed. Barbara Aland, Kurt Aland, Johannes Karavidopoulos, Carlo M. Martini, and Bruce M. Metzger (Stuttgart: United Bible Societies, 1998).

[21]Raymond C. Kelcy, *The Letters of Paul to the Thessalonians*, The Living Word Commentary, vol. 13 (Austin, Tex.: R. B. Sweet Co., 1968), 66.